1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

శుక్రవారం | జులై 12, 2024 | www.navatelangana.com

ఆరో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-ములుగు



65ఏండ్లు పైబడిన అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్ల లక్ష రూపాయలు, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గురువారం ఆరో రోజు చేరాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె సమ్మక్క మాట్లాడుతూ మంత్రి సీతక్కను అంగన్వాడీలు వెళ్లి కలిసి వినతిపత్రం ఇస్తే సీతక్క స్పందించినట్టు తెలిపారు. కానీ ఇప్పటికే అంగన్వాడీ ఆయాలకు బోన్ పరీక్షలు జరిపి, టీచర్స్, ఆయాలను సెంటర్‌కు రావొద్దు అని తాళాలు అప్పజెప్పాలని అంటున్నారని ఆరోపించారు.కొత్త జీ ఓ వచ్చే వరకు పాత జీ ఓ ప్రకారం చేస్తున్న రిటైర్మెంట్ ప్రక్రియను ఆపాలి అని తాజాగా జూన్ 29 న విడుదల చేసిన మెమో నెంబర్ 1334ను ఉపసంహరించుకొని 65ఏండ్లు దాటిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలి కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, సరిత, సూరమ్మ, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

గొండ్వాన న్యాయ కళాశాల కోసం సీఎంకు లేఖ

నవతెలంగాణ-వెంకటాపురం



ఐదో షెడ్యూలు భూభాగమైన భద్రాచలం కేంద్రంగా గొండ్వాన ఆదిమ తెగల కోసం న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య తెలిపారు. గురువారం గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘ రాష్ట్ర కమిటీ సమీక్ష సమావేశం రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ భద్రాచలం డివిజన్ ఏజెన్సీ ప్రాంతమైన ఆదివాసి విద్యార్థులు ఉన్నంత స్థాయికి ఎదగాలని భూమి కోసం,నీటి కోసం,అడవి కోసం, కొమరం భీమ్ లాగా ఉద్యమించాలని ఆయన అన్నారు. బ్రిటీష్ వాళ్లని తరిమికొట్టిన ఘనత ఆదివాసి ఉద్యమకారులదేనని తెలిపారు. ఒకప్పుడు నూగూరు తాలూకా పేరు తెచ్చుకున్న ఆదివాసీలు చేసిన పోరాటమే పలితమేనని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో భద్రాచలం కేంద్రంగా గొండ్వాన న్యాయ కళాశాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. దీంతో ఆదిమ జాతి విద్యరంగలో తీర్చిదిద్దటం ద్వారా ఆదివాసి చట్టాలు పరిరక్షణ కోసం తోడ్పడతాయని తెలిపారు. సమావేశంలో జీఎస్పి కమిటీ సభ్యులు పూనెం మునేశ్వరావు జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు పూనెం ప్రతాప్ పాల్గొన్నారు.

పేదలకు అండగా శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్

నవతెలంగాణ-మంగపేట



ఆపదలో, ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు తమ శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ తరుపున ఆసరాగా నిలుస్తామని ట్రస్టు చైర్మన్ బాడిశ నాగ రమేష్ అన్నారు. మండలంలోని రమనక్కపేట గ్రామానికి చెందిన పొనగంటి రవి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. కాగా విషయం తెలుసుకున్న శ్రీ రామకష్ణ సేవా ట్రస్టు సభ్యులు గురువారం నాగ రమేష్ ఆదేశానుసారం వారి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అనంతరం మతుని కుటుంబానికి రూ.2వేల నగదును, 25కిలోల బియ్యాన్ని సాయంగా అందించారు. మండలంలోని నిరుపేదలకు సహాయం అందించేందుకు శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ ఎల్లవేళలా ముందుంటుందని నాగ రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇందారపు రమేష్ బట్ట యుగంధర్ మాటూరి నాగేంద్ర బాబు మాటూరి రామకష్ణ పూనారపు చంటి మంచర్ల కిషోర్ మంచర్ల కన్నయ్య మునిగేల మహేష్ తిరుపతి తోకల గౌరి కర్రివర్మ పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని మేడారం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని గురువారం అదనపు కలెక్టర్ శ్రీజ, ఎంపీడీవోతో కలిసి సందర్శించి, పరిశీలించారు. అనంతరం నర్సరీలో పర్యటించి మొక్కల పెరుగుదలకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సుమన వాణి, ఎంపీఓ శ్రీధర్‌రావు, మేడారం పంచాయతీ కార్యదర్శి కొర్నేబెల్లి సతీష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం, నగదు అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేట్ వరంగల్ మూడో డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ బాధిత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నగదు అందించారు. ఈ సందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ పైడిపల్లిలోని మధ్యగూడెంకు చెందిన జన్ను రెడ్డి, జన్ను పోచమ్మలు ఇటీవల మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఒక్క కుటుంబానికి 50కేజీల బియ్యం, రూ.నగదు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగేందర్, డాన్ హరి, యాకయ్య, చిన్ను, బిక్షపతి విజేందర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు, స్వాగతం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం పలువురు ఉపాధ్యాయులకు వీడ్కోలు, స్వాగత సమావేశం నిర్వహించారు. 9ఏండ్లుగా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ప్రమోషన్‌పై వెళ్లిన కాసర్ల రమేష్, బదిలీపై వెళ్లిన బానోత్ సూర్యంను ప్రాథమిక పాఠశాల బందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. యుపిఎస్. బుస్సాపూర్ నుంచి కే. సతీష్‌ఈ పాఠశాలకు బదిలీపై వచ్చారు. ఎంపీపీఎస్ తప్పమంచలో పని చేస్తున్న కే.రాజారాం బదిలీపై రావడంతో వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రఘురాం, వై కన్య, రాజు, మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మార్సీ సిబ్బంది విష్ణు, రజిత తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. గురువారం మండలంలోని సోమలగడ్డ గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రజలెవరూ సైబర్ నేరగాళ్ల మోసపూరిత మాటలకు మోసపోకూడదని వివరించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చే యాలని, లేని ఎడల పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమను సంప్రదించాలని సూచించారు.

న్యాయవాదుల నిరసన

నవతెలంగాణ-ములుగు

సిద్దిపేట కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న రవికుమార్‌పై ఏఎస్సై దాడిని ఖండిస్తూ గురువారం ములుగు న్యాయవాదుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఏఎస్సై ఉమారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ముందు నిరసన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొననున్నావారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మస్రగాని వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె. సునీల్, సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వర్ రావు, బి. సారంగపాని, బి. చంద్రయ్య, భిక్షపతి, కొండి రవీందర్, చిరంజీవి,బి.ప్రతాప్, అశోక్, రాజేందర్, విజయ్ కుమార్, మన్సూర్ అలీ, మాధవశంకర్, కుమారస్వామి,మహిళ న్యాయవాదులు సుష్మిత, అర్చన, నవత, రజిత, మానస పాల్గొన్నారు.

కళాశాల తరగతి గదుల ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-వెంకటాపురం



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదుల ఏర్పాట్లను మడల ప్రత్యేక అధికారి లెనీనా గురువారం సందర్శించి పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కళాశాల కార్యాలయాన్ని సందర్శించి జూనియర్ కళాశాల తరగతుల నిర్వహణ కోసం అనువైన ప్రదేశాలను ఆమె పరిశీలించారు. ఉన్నత పాఠశాలలోని నిర్మాణంలో ఉన్న నూతన భవనం, బీసీ మర్రిగూడెంలోని పాలెంవాగు ప్రాజెక్టు క్వార్టర్స్, దసలి పట్టు పరిశ్రమ భవనం ఆమె సందర్శించి ఆయా వివరాలను.. కలెక్టర్‌కు చరవాణి ద్వారా అక్కడికక్కడే తెలిపారు. నూతన కళాశాలకి అనువైన తరగతి గదులను, రాబోయే పరీక్షల నిర్వహణను కూడా దష్టిలో పెట్టుకొని, అన్ని విధాల సౌకర్యంగా ఉండే ఏర్పాట్లు చేస్తామని ఆమె అన్నారు, ముఖ్యంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అందుబాటులో ఉండేలా కళాశాల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ములుగు జిల్లా ఇంటర్ విద్యాధికారి పుల్లకాండ వెంక టేశ్వర్లు, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు, మండల అభివద్ధి అధికారి జి. రాజేంద్ర ప్రసాద్, పంచాయతీ అధికారి ఆర్ హనుమంతరావు, పధానోపాధ్యాయులు గొంది వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు అనుమతి వచ్చేనా..?

కళాశాలలో ప్రిన్సిపాల్ ఒక్కరే నియమాకం..

బోధన వైద్యుల విముఖత

ఎన్ఎంసీ నో.. జాబితాలో నర్సంపేట

ఈ ఏడాది ఎంబీబీఎస్ బ్యాచ్‌కు అందడం కష్టమే..!

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట వైద్య బోధన కళాశాలకు ఎన్ఎంసీ నుంచి ఈ ఏడాది అనుమతి రావడం కష్టతరంగానే మారింది. ఇటీవల రాష్ట్రం నుంచి ఎన్ఎంసీ అనుమతి కోసం దరఖాస్తు చేసిన 8ప్రభుత్వ కళాశాల జాబితాలో నర్సంపేట కూడా ఉంది. వివిధ సాంకేతిక లోపాలను ఎత్తిచూపుతూ ఇటీవల జాతీయ వైద్య కమిషన్ లేటర్ ఆఫ్ పర్మిషన్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పడంపై సందిగ్ధత నెలకొన్నది.

నర్సంపేటలోని పాకాల రోడ్డులో ప్రస్తుతం జనరల్ ఆసుపత్రి సముదాయం నిర్మాణం తుది దశకు చేరుకొంది. ఇంకా కళాశాల భవన సముదాయం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అప్పటి వరకు ఆసుపత్రిలోని ఏ బ్లాక్, సీ బ్లాక్‌పై అంతస్తులో వైద్య కళాశాలను 50సీట్లతో తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఇందుకు ఇటీవల ఎన్ఎంసీ బృందం ఆసుపత్రిని సందర్శించి పనులను పరిశీలించింది. జూలై చివరి నాటికి నిర్మాణ పనులు, మౌలిక సౌకర్యాలు, బోధన వైద్యులు, ఇతర సిబ్బంది నియమాకం పూర్తి చేయాలని సూచించింది. ఆగస్టు చివరి నాటికి ఆసుపత్రిలో సరిపడా అవుట్, ఇన్ పేషట్లు పూర్తి స్థాయిలో నిర్వహణ సంతృప్తికరంగా ఉంటేనే అనుమతి ఇవ్వడం సాధ్యమవుతుందని తేల్చిచెప్పినట్లు అధికారులు తెలిపారు.

బోధన వైద్యుల విముఖత

కళాశాల అనుమతి కోసం 14మంది సీనియర్ రెసిడెంట్ ప్రొఫెసర్‌లు, 20మంది అసోసియేట్ ప్రొఫెసర్‌లు, 25మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు మొత్తంగా 59మంది నియమాకంతో పాటు ఇతర బోధనేతర సిబ్బంది నియమాకం చేసి ఉండాలని ఆదేశించింది. నర్సంపేటలోని జనరల్ ఆసుపత్రి, కళాశాలకు ప్రొఫెసర్ స్థాయి బోధన వైద్యులు రావడానికి విముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెల్సింది. ఈ నెల చివరి నాటికి ఎలాగోలా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఇంజనీరు అధికారులు చెబుతున్నారు. ఇక ఆసుపత్రి నిర్వహణ,



బోధన వైద్యులు అందుబాట్లోకి రావాల్సి ఉంది. ఎన్ఎంసీ అనుమతి కోసం ఇటీవల మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు రాష్ట్రంలోని 8కళాశాలలో 607అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియమాకానికి నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రక్రియ మొదలెట్టింది.

కళాశాలలో ప్రిన్సిపాల్ ఒక్కరే నియమాకం..

నర్సంపేట మెడికల్ కాలేజ్‌కు 25మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు కావాల్సి ఉంది. ప్రస్తుతం కళాశాలలో ప్రిన్సిపాల్ తప్పా బోధన వైద్యులు నియమాకం కాలేదు. వివిధ విభాగాలకు సంబంధించి ఇటీవల 32మంది వైద్య సిబ్బందిని మాత్రమే అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామాకం చేశారు.ఈ నియమాకంలోనూ అవకతవకలు చోటు చేసుకొన్నాయని అభ్యంతరాలు వచ్చాయి. ఈ వివాదం ఇలా ఉండగా కళాశాల అనుమతికై ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం ఇప్పటికే పూర్తి స్థాయి ఫ్యాకల్టీ నియమాకం చేసి ఉండాలి. ఆసుపత్రిలో ఇన్, అవుట్ పేషంట్‌లు నమోదు కావాల్సి ఉంది.

ఎన్ఎంసీ నో.. జాబితాలో నర్సంపేట

ఇప్పటికీ రాష్ట్రంలోని 8 ప్రభుత్వ కొత్త వైద్య కళాశాలలో నియమాక ప్రక్రియ ప్రారంభం కాలేదు. దీంతో అనుమతి ఇవ్వడం కుదరదని ఎన్ఎంసీ తేల్చి చెప్పింది. ఈ జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగుతో పాటు నర్సంపేట కూడా ఉంది. ఎన్ఎంసీ ఎల్‌వోపీ జారీ చేస్తేనే ఈ యేడాది కేటాయించిన 50ఎంబీబీఎస్ సీట్లతో బోధన ప్రారంభంకానుంది. ఎన్ఎంసీ ఇచ్చిన గడువుకు ఇంకా కేవలం 40రోజుల వ్యవధి మాత్రమే ఉంది. తిరిగి ఆగమేగాల మీద నియమాక ప్రక్రియ ప్రారంభించినా నర్సంపేటలోని మెడికల్ కళాశాలకు రావడానికి వివిధ స్థాయి ప్రొఫెసర్‌లు సుముఖత వ్యక్తం చేయాల్సి ఉంది. ఇన్ని అవరోదాలు, సాంకేతిక అడ్డంకుల నడుమ కళాశాలకు ఈ యేడాది ఎన్ఎంసీ నుంచి అనుమతి రావడం ప్రశ్నార్థకమనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా నిర్ణీత గడువులోపు ఆసుపత్రి నిర్మాణం, నియమాకాల వేగవంతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరువ కనపర్చి కళాశాల ప్రారంభం అయ్యేలా తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎన్ఎంసీ బృందం తుదిగా సందర్శించాకే అనుమతి

డాక్టర్ బీ.కిషన్ (కళాశాల ప్రిన్సిపాల్)



వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇటీవల ఎన్ఎంసీ బృందం సందర్శించింది. ఆసుపత్రి నిర్మాణం, ఇతర ఏర్పాట్లపై బృందం పరిశీలించింది. కళాశాల అనుమతి కోసం పలు సూచనలు జారీ చేసింది. ఈ మేరకు ఈ నెల చివరి నాటికి నిర్మాణాలు పూర్తి చేసి ఇంజ నీరింగ్ శాఖ అప్పగించాలి. ఆగస్టులో ఆసుపత్రి నిర్వహణ ప్రారంభం కావాల్సి ఉంది. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు అసోసియేట్ ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియమాకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ స్థాయిలో అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసినట్లు సమాచారం ఉంది. ఎంపిక తదుపరి వారు జాయిన్ కావాల్సి ఉంది. ఆసుపత్రి ప్రారంభమైయ్యాక తుదిగా ఎన్ఎంసీ బృందం పరిశీలించి సంతృప్తి చెందాక కళాశాలకు అనుమతి జారీ చేస్తుంది. ఈ యేడాది నుంచే 50ఎంబీబీఎస్ సీట్లతో కళాశాల ప్రారంభించడానికి తగు చర్యలు చేపడుతున్నాం.



రూ.8లక్షలు కాజేసిన ఐకేపీ సీఏ

విచారణలో తేల్చిన అధికారులు

13మంది సభ్యుల సొమ్ము స్వాహా

నవతెలంగాణ ఏటూరునాగారం (ఐటీడీఏ)

మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో గ్రామీణ అభివద్ధి శాఖ (సెర్ప్) ద్వారా స్త్రీ నిధితో పావులవడ్డీ రుణాలు ఇచ్చేందుకు గ్రామైక్య సంఘాలకు ఒక వీఓఏ(సీఏ) సెర్ప్ ద్వారా నియమిస్తారు. ఆమె సంఘ సభ్యులను పొదుపు, రుణాలను చెల్లించే విదంగా మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. ఇదే అదునుగా చూసిన ఏటూరునాగారం మండలం రొయ్యూర్ అరుణోదయ గ్రామైక్య సంఘం సీఏ అల్లంల అరుణ రూ.8లక్షలు వాడుకున్నట్లు విచారణ అధికారులు స్త్రీనిధి ఆర్ఎం అనిల్‌రావు, సహాయ మేనేజర్ జ్యోతిలు తేల్చారు. గురువారం రొయ్యూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. అల్లంల అరుణ అరుణోదయ గ్రామైక్య సంఘంలో 13మంది సంఘ సభ్యుల పావులవడ్డీ రుణం డబ్బులు వాడుకున్నారని తెలిపారు. ఈ సంఘ సభ్యులు అల్లంల అరుణపై ఈ నెల 9వ తేదీన మండల సమాఖ్య, ఏపీఎంలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం తాము విచారణ చేపట్టామన్నారు. వీఓ పరిధిలోని చిన్న సంఘాల సభ్యులందరినీ ఒక్కక్కరినీ ప్రశ్నించి ఏం జరిగిందో తెలుసుకున్నారు. ఈ విషయంపై సీఏ అరుణను ప్రశ్నించగా డబ్బులను వాడుకున్నట్లు విచారణలో ఒప్పుకుందన్నారు. సంబంధిత డబ్బును తిరిగి చెల్లిస్తానని ఒప్పుకున్నట్లుగా తెలిపారు. సంబంధిత నివేదిక తాము డీఆర్డీఏ పీడీకి నివేదిస్తామని తదుపరి చర్యలు సంబందిత అధికారే తీసుకుంటారని తెలిపారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి

నవతెలంగాణ-ఖానాపురం

వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని బుధరావుపేటలో ఉన్న జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో నీటి నిల్వ ఉండి దోమల వ్యాప్తి వలన ప్రజలు సీజన్ వ్యాధుల బారిని పడే అవకాశం ఉంటుందని అన్నారు. సీజనల్ వ్యా ధులలో అతి తొందరగా వ్యాపించే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా, జలుబు, దగ్గు కండ్లకలక, స్కిన్ డిసీజెస్ వంటి వ్యాధులువ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్క రించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జనాభా పెరుగుదల వలన ఎదుర్కొనే పలు సమ స్యలపై, సుస్థిర అభివృద్ధిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాలలో హెల్త్ సూపర్వైజర్ రామ లింగయ్య, హెల్త్ స్టాఫ్ కనక లక్ష్మి, వినోద, ప్రతిభ, భార్గవి, జ్యోతి, రమ్య భాస్కర్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

పెండింగ్ స్కాలర్షిప్

ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి

నవతెలంగాణ-ములుగు



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవో రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ లేక పేద మధ్యతరగతి విద్యార్థులు దూరమవుతున్నారని, ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసినా ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఐదేండ్లుగా విద్యార్థులకి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడం లేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం తీరుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. విద్యార్థుల విషయంలో నూతన ప్రభుత్వం చిన్న చూపు చూడడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్, జిల్లా సహాయ కార్యదర్శి మోరే లక్ష్మణ్ పాల్గొన్నారు.

మేడారం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

మేడారంలో అధికారులతో సమీక్ష సమావేశం

నవతెలంగాణ-తాడ్వాయి



మేడారం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ గురువారం మేడారంలోని ఐటిడిఏ గెస్ట్‌హౌస్ సమావేశ మందిరంలో మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల దేవాలయ అభివృద్ధి, పారిశుధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్‌జీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలు, వాటి స్థితిగతులను కలెక్టర్ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు రోజుల్లో దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగు తుందని, ఆలయ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం సమ్మక్క-సారలమ్మ దేవాలయం ప్రాంగణం, క్యూలైన్లు, మంచె, పరిసరాలు పరిశీలించారు. చిలుకలగుట్ట, జంపన్నవాగు, మ్యూజియం, కొంగలమడుగు, రెడ్డిగూడెను కలెక్టర్ సందర్శించి రెడ్డిగూడెం వద్దనున్న 28ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కే సత్యాపాల్‌రెడ్డి, మేడారం దేవాలయం ఈఓ రాజేందర్, ఆర్అండ్‌బి, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దారు తోట రవీందర్, ఎంపీడీవో సుమనవాణి, ఎంపీఓ శ్రీధర్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకష్ణ

నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకష్ణ హాజరై మాట్లాడారు. పాఠశాలలో భవనాలు త్వరలోనే పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. తాత్కాలికంగా రెండు నెలలు పాఠశాలను మూసి ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్‌కు రైతు వేదికను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మాట్లాడుతూ హాస్టల్ గ్రామానికి చివరిగా ఉందని, అందులో పాములు, తేళ్ల విషపురుగులు ఎక్కువ తిరుగుతున్నాయని, రైతు వేదికలో కనీస సౌకర్యాలు లేవని, చెరువుకు దగ్గర ఉంటుందని వివరించారు. ఈ రెండు నెలలు పిల్లలను ఈ పాఠశాలలోనే విద్య బోధించాలని, భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా నిధులు కేటాయించాలని వారు కోరారు. ఈ సందర్భంగా జేడీ బాలకష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన తీర్మానాన్ని రాతపూర్వకంగా ఇవ్వాలని సూచించారు. అనంతరం తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చిన్న చిన్న సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవోతో ఫోన్‌లో మాట్లాడి పాఠశాలలో పరిసరాలను గ్రామపంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించాలని ఆదేశించారు. పాఠశాలలో బురద లేకుండా మొరం పోయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ,ఉపాధ్యాయుల బందం, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ బాషమియా, కార్యదర్శి పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, గొల్లపల్లి స్వామి, ప్రశాంత్, మడ్డి కుమారస్వామి, గర్నపెల్లి రాజు, పులి రవీందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం జులై 12, 2024
www.navatelangana.com

నవాబ్ అలీనవాజ్‌జంగ్ బహదూర్ సేవలు చిరస్మరణీయం

- టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ సమాజ వికాసానికి ఎనలేని కృషి చేసిన ఆలీ నవాబ్ జంగ్ సేవలు చిరస్మరణీయమని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కొనియాడారు. టీజీ ఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్‌లో తెలంగాణ ఇంజనీర్ నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్ 147వ జయంతిని గురువారం నిర్వహించగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఇంచార్జి డైరెక్టర్‌లు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎండీ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఇంజనీర్ నవాబ్‌ఆలీనవాజ్‌జంగ్ ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచన సరళిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క ఇంజనీర్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆసియా ఖండంలోనే నిజాంసాగర్ డ్యాము భిన్నమైన పద్దతిలో నిర్మించిన ఘనత కేవలం నవాబ్ ఆలీకి దక్కుతుందన్నారు. ఛీఫ్ ఇంజనీర్‌గా ఉన్న కాలంలో నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ అనేక భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు రూపక ల్పన చేసి, వాటిని విజయవంతంగా నిర్మించారన్నారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చే హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ చెరువుల రూపకల్పన నవాబ్ ఆలీ ప్రతిభ అని అభివర్ణించారు. నవాజ్ జంగ్ పేరు మీద నిజామాబాద్ లోని ఆలీసాగర్ ప్రాజెక్టుకు నామకరణం చేశారని అన్నారు. హైదరాబాద్ ఆర్ట్స్ కాలేజీ, ఉస్మానియా హాస్పిటల్, జూబ్లీహాల్ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ తదితర ఎన్నో చారిత్రాత్మక కట్టడాలను నిర్మించి ప్రజల అవసరాలను తీర్చారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, వి.తిరుపతిరెడ్డి, టి.మధుసూదన్, సిజీయంలు కె.తిరుమల్ రావు, కె.కిషన్, రవీంద్రనాథ్, రాజుచౌహాన్, కేఎస్.గుట్ట, జాయింట్ సెక్రటరి కె.రమేష్ జీఎంలు నాగప్రసాద్, గిరిధర్, మనోహరస్వామి, శ్రీకష్ణ, వేణుబాబు, మాధవరావు, శ్రీనివాస్, దేవేందర్, సత్యనారాయణ, మల్లికార్జున్, జాయింట్ సెక్రటరీ కె.రమేష్, ఎస్ఈ సివిల్ అంకుస్, కంపెనీ సెక్రటరి కె.వెంకటేశం, డిఈ (ఐటీ) కె.అనిల్ కుమార్, డిఈ (టి) శ్రీధరచారి, అకౌంట్స్, పిజీ, ఆర్టిజన్స్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

విదేశీ విద్య స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ విద్యార్థుల విదేశీ విద్య సియం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకముకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాకవర్గాల వారు విదేశాల్లో పైచదువుల నిమిత్తం సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టోరల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్ మరియు సింగపూర్ దేశాల్లో చదువుటకు అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 2024 జనవరి 1 నుండి 2024 జులై 31 కాలంలో స్ప్రింగ్‌సీజన్ అడ్మిషన్ తీసుకున్న అర్హతకలిగిన అభ్యర్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆగస్టు7లోపుదరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తు, జత పత్రాలు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, హనుమకొండ కార్యాలయంలో అందించాల న్నారు. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉండాలని,ఇట్టి పథకం క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్, ఆర్థిక సహాయము క్రింద ఇరవై లక్షలు రెండు విడుతలలో చెల్లించబడునని, ఒక వైపు విమాన ప్రయాణ చార్జీలు అరవై వేలు అందిస్తారని డిడబ్ల్యూడిఓ తెలిపారు.

జర్నలిస్టులపై పోలీసుల దాడికి ఖండన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టియుడబ్ల్యూజె (హెచ్-143) హన్మకొండ జిల్లా శాఖ పక్షాన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీవాయిదా వేయాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని కవర్ చెయ్యడానికి వెళ్లిన జీ న్యూస్ జర్నలిస్టు చరణ్ ను పోలీసులు అరెస్టు చేయడం హేయనీయం. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్య వహరిస్తూ వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరిం చడమే. తెలంగాణలో మరోసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లాగా పోలీస్ రా జ్యం వచ్చిందా అనే విధంగా పోలీసుల వ్యవహార శైలి ఉంది. బాధ్యులైన పోలీ సులపై ప్రభుత్వం వెంటనేచర్య తీసుకోవాలని, భవిష్యత్తులో జర్నలిస్టులపై పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడితే తప్పనిసరిగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, నాయకపు సుభాష్, వరంగల్ జిల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్‌కుమార్‌గౌడ్, యూనియన్ నాయకుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు అంతడుపుల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగే శ్రీనివాస్, సంపేట సుధాకర్, కార్యవర్గ సభ్యులు దిలీప్, వీడియో జర్నలిస్టు నాయకుడు తోట తిరుమల్, యూనియన్ నాయకులు పబ్బు సతీష్, ఉప్పుల తిరుపతి, తాళ్లపల్లి వేణు, శ్రీకాంత్, ప్రశాంత్, కిషోర్ పాల్గొన్నారు.

శాయంపేట : ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై, జర్నలిస్టులపై జరిగిన దాడి అమానుష చర్య అని బిఆర్‌ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అభివర్ణించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓయూ విద్యార్థులపై, జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాబోయేరోజులలో ప్రజలు, నిరుద్యోగులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, నాయకులు అరికిళ్ల దేవయ్య, బిఆర్‌ఎస్వి నాయకులు బెరుగు తరుణ్ గోపి, అరికిళ్ల వెంకట్, తట్ల సాయి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు ఇంచార్జి బొజ్జ హేమంత్ అద్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ ఇస్మాయిల్ సమక్షంలో ఆత్మకూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షులు, అనీఫ్ కార్యదర్శి గా, కావ్య ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా ఇస్మాయిల్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోవడం లేదు, ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో ఉన్నటువంటి సమస్యలను తీర్చలేకపోయి విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ వారికి స్కాలర్షిప్స్, మధ్యాహ్న భోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యాసంస్థలను పట్టించుకోని వారి సమస్యలను తీర్చాలని అన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొచ్చు ఈశ్వర్ పరకాల పట్టణ అధ్యక్షులు , కోకిల సాయి తేజ పట్టణ కార్యదర్శి , అరవింద్, రామ్ చరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి



నవతెలంగాణ-సుబేదారి

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగాఉన్న పెన్షనర్‌ల సమస్య లను వెంటనేపరిష్కరించాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాక ర్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతిపత్రం అందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం లో ప్రభుత్వ ఉదాసీన వైఖరిని తప్పుపడుతూ దానికి నిరసనగా గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా శాఖ పక్షాన దశలవారి పోరాటాల్లో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఆర్.మోహన్, జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణ రావు, నరసింహారెడ్డి, సరళ, వెంకటరెడ్డి, జగదీష్, చంద్రరెడ్డి, నాగేశ్వర్‌రావు, వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసే వరకు పోరాటం

- కనీస వేతనం రూ.26వేల సాధనకు కార్మికులు ఉద్యమించాలి
- సీఐటీయూ హన్మకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-ఎస్ఓవోస్ కాలనీ

కేంద్ర ప్రభుత్వం కరోనా కాలంలో గుట్టుచప్పుడు కాకుండా మంద బలంతో పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా దొడ్డిదారిన కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 లేబర్‌కోడ్‌లను రద్దు చేసే వరకు, రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను సాధించేవరకు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇచ్చేంత వరకు ఉద్యమించాలని జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం కాజీపేటలో వెంకటస్వామి, కోటి, సువర్ణ అధ్యక్షతన జరిగిన మహాసభ కు ముఖ్యఅతిథులుగా సీఐటీ యూ హన్మకొండ జిల్లాఅధ్యక్షుడు టి.ఉప్పలయ్య, జిల్లా కా ర్యదర్శి రాగుల రమేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలాగా రూ.21 వేల కనీస వేతనం వెంటనేఅమలుచేయాలని, అందుకోసం కార్మికవర్గం అంతా ఈ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చే యాలని మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు.

మున్సిపల్ కార్మికులకు రూ.21 వేల కనీస వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికులపై రోజురోజుకీ తీవ్రమైన వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అందరికన్నా ఎక్కువ కష్టంచేస్తూ, అందరికన్నా తక్కువజీతం పొందుతూ, నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులకు చాలీచాలని జీతాలుఇస్తూ, కార్మికు లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనివిమర్శించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు రూ.26వేల కనీసవేతనం సాధించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు అనంతరం 40 మందితో మండల కమిటీ ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా కోటి, కార్యదర్శిగా ఎర్ర నరేష్, గౌరవ అధ్యక్షులుగా వెంకటస్వామి, సుధాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మైదంకుమార్, సలహాదా రులుగా మల్లయ్య, కారుఉపేందర్, ఉపాధ్యక్షులుగా అరూరి రవీందర్, రేణుక, సహాయ కార్యదర్శులుగా సతీష్, మౌనిక, సువర్ణ, మరో 28 మందితో మండల కమిటీని ఎన్నుకొని వచ్చే పిఆర్సీలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు రూ.26వేలుకనీస వేతనాలివ్వాలని, చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగం, ఆర్థిక సహాయం నిర్ణయించడానికి వేసిన కమిటీని రద్దు చేసి, నెల రోజుల్లో ఉద్యోగం, ఆర్థిక సహాయం చేయాలని, చనిపోయిన కుటుంబానికి రూ.10 లక్షలు కార్పొరేషన్ బడ్జెట్ నుంచి ఇవ్వాలని. కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని, ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలని, ప్రతి ఆదివారం, గురువారం సెలవులు కచ్చితంగా అమలు చేయాలి అని ఇటాచ్ మిషన్లు, ట్రాక్టర్లు,ప్రభుత్వ స్వచ్ఛఆటోలు, వెంటనే రిపేర్లు చేయించాలి అని తీర్మానాలు చేశారు. ఈ సభలో మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు, మాతంగి నవనీత పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం : సీపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మత్తుపదార్థాల నుండి యువతను కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ట్రైసిటీతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు, వినియోగం జరిగే ప్రాంతాల వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు ఇప్పటి వరంగల్ గంజాయికి సంబంధించి నమోదైన కేసులు, పట్టుబడిన స్మగ్లర్లు, గంజాయి వివరాలను పోలీస్‌కమిషనర్ స్టేషన్‌ల వారిగా అడిగి తెలుసుకోవడంతోపాటు గంజాయి కట్టడికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు,



సలహాలు అందజేశారు. అనంతరం పోలీస్‌కమిషనర్ మాట్లాడుతూ గంజాయి అక్రమరవాణా వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తుపదార్థాలబారినపడి ఎంతోమందియువత భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని. యువత జల్సా జీవితంతోపాటు సులభంగా డబ్బు సంపాదన కో సం అక్రమమార్గంలో గంజాయి రవాణాకు పాల్పడు తున్నారని. ఇలాంటి యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణాకు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని. గంజాయి నియంత్రణ కై నార్కోటిక్ విభాగం అధికారుల సహకారం తీసుకోవాలని. మనందరం సమన్వయంతో పనిచేస్తూ భవిష్యత్తులో వరంగల్ కమిషనరేట్‌ను గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్, సైదులు, దేవేందర్ రెడ్డి, తిరుపతి, భీమ్ శర్మ, తిరుమల్ డేవిడ్ రాజుతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు, నార్కోటిక్, సిసిఆర్బి, అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన కుడా చైర్మన్ ఇనుగాల

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కుడా చైర్మన్ ఇనుగల వెంకట్రాంరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి తనపై నమ్మకంతో కుడా చైర్మన్‌గా పదవి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎమ్మెల్యేలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

గురుపౌర్ణమి గోడ పత్రికను ఆవిష్కరించిన సీపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ సాయి సేవాదల్ ఆధ్వర్యంలో నిర్వహింబడే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన గోడపత్రికను వరం గల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 21గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎల్లంబజారు సాయి సేవదల్ మందిరం నిర్వహించబడే గు రుపౌర్ణమి వేడుకలను ఘ నం గా నిర్వహించబడుతుందని. ఈ సందర్భంగా24 గంటల అఖండ ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి ఏక నామ మహాజ్ఞం, షిరిడిలో మాదిరిగా నాల్గు హరతులు, ఉదయం 12 గంటలకు మహా అన్నదానం, సాయంత్రం పల్లకి ఉత్సవం నిర్వహించబడుతుందని సాయి భక్తులు అధిక సంఖ్య హాజరయి తీర్థ ప్రసాదాలు స్వీకరించి బాబా ఆశీస్సులు పొందగలరని సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రమేష్, రవీంద్ర చారి శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

బాసిత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలకు కిట్స్ చేయూత



నవతెలంగాణ-హసన్‌పర్తి

కిట్స్ సంస్థాగత సామాజిక బాధ్యత కింద బాసిత్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు, ప్రింటర్, స్పోర్ట్స్ మెటీరియల్ ను అందజేశారు. మాజీ రాజ్య సభ సభ్యుడు, కిట్స్‌కళాశాల చైర్మన్ కెప్టెన్‌వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణ రెడ్డి అధ్వర్యంలో సంస్థాగత సామాజిక బాధ్యత కింద హన్మకొండ బాసిత్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు రెండు కంప్యూటర్‌లు, ఒక ప్రింటర్, స్పోర్ట్స్ మెటీరియల్ ను విరాళంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర ప్రయోజనాల కోసం అద్భుతమైన అవకాశం లభించినందుకు మేము చాలా సంతోషిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా జీహెచ్ఎస్ బాసిత్‌నగర్ ప్రధానో పాధ్యాయులు సి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కిట్స్ యాజమాన్యం తక్షణమే స్పందించి, విద్యపై స్ఫూర్తిదాయకంగా సరికొత్త వస్తువులను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం డిజిటల్ అక్షరాస్యత ప్రస్తుత అవసరాలను పొందేందుకు కంప్యూటర్ సిస్టమ్‌లు మా విద్యార్థులకు సహాయపడతాయన్నారు. స్పోర్ట్స్ మెటీరియల్, టెన్నికాయిట్ రింగులు, స్కిప్పింగ్ రోప్‌లను విరాళంగా అందించినందుకు హెచ్ఎం సి.మహేందర్ రెడ్డి కతజ్ఞతలు తెలిపారు.

కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ కిట్స్ విద్యాసంస్థ ప్రభుత్వ విద్యార్థి సమాజానికి మెరుగైన సేవ చేస్తోందన్నారు. క్రీడలు, టేబుల్ టెన్నిస్ కోసం ఇండోర్ స్టేడియం, క్యారమ్‌లు, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, ఫుట్‌బాల్, లాన్ టెన్నిస్, ఖో-ఖో వంటి అవుట్ డోర్ గేమ్‌ల కోసం మైదానాలు, వివిధ ఆటల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పాఠశాలలకు సుసంపన్నమైన మౌలిక సదుపాయాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి.నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, బాసిత్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎ.పరమేశ్వర్, బి.రవి, కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, ప్రజా సంబంధాల అధికారి, డాక్టర్ డి.ప్రభాకరా చారి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

- హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సత్వరచర్యలు తీసుకోవాలని ఆర్‌డీఓ వెంకటేష్ తహసీల్దారు సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఆయన కోర్టు పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ ఉన్న పలు రికార్డుల నివేదికలో పొరపాట్లు లేకుండా చిన్నచిన్న సవరణలు చేసి అసలైన భూయజమనులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారి సంబంధిత నివేదిక రూపకల్పనలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ల క్షేత్రస్థాయి నివేదిక తప్పని సరిగా తీసుకోవాలన్నారు. కోర్టుకేసులకు సంబంధించిన నివేదిక రూపకల్పనలో జాగ్రత్తగా పరిశీలించి న్యాయ సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. అంతే కాకుండా ఒకసారి కోర్టు పరిధిలో ఉన్న సమస్యలు సవరణ చేసే క్రమంలో తదుపరి కోర్టు కేసులు పునరావృతం కాకుండా రెవెన్యూ అధికారులు నిశితంగా పరిశీలించి నివేదికలు రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వెంట తహశీల్దారు చల్ల ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ మహ్మద్ రహీమ్, అర్ఐలు ఫాజిల్, కుమారస్వామి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని అక్కంపేట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లబోయిన రవి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్సీ మధుసూదనాచారి పరామర్శించారు. ఈ సందర్భంగా పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాడి మల్లయ్య, దామెర మండల పార్టీ అధ్యక్షులు గండు రాము, అంబాటి రాజస్వామి, డాక్టర్ సంజీవరావు, సామల కుమారు,ముల్కనూరు శీను, రేగుల కిషోర్, వీరేశం,గోపు శీను సాంబయ్య భద్రయ్య లచ్చిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

నోడల్ అధికారులతో ఎన్‌పీడీసీఎల్ సీఎండీ సమీక్ష

నవతెలంగాణ-నయీంనగర్

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో గురువారం రోజున సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, సర్కిల్ నోడల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఓవర్ లోడ్ ఫీడర్లను గుర్తించి వాటిపై భారం పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెల్యూర్లు కాకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, ఆయిల్ లీకేజీ కాకుండా చూడాలని, పీక్‌లోడ్ సమయంలో కూడా చెక్ చేయాలనీ అన్నారు. లోడ్‌పడు తున్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి లోడ్‌సామర్థ్యం పెంపుచేసుకోవాలన్నారు . ప్రతీ పోల్‌కు నంబరింగ్ చేయాలనీ ఆ నెంబర్‌ల ద్వారా సులభంగా గుర్తించి సమ స్యలను త్వరితగతిన పరిష్కరించే వీలుంటుందని అన్నారు . బ్రేక్ డౌన్స్ , ట్రిప్పింగ్స్ కాకుండా లైన్ల, సబ్ స్టేషన్ నిర్వహణ చెప్పట్టాలని, సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు . పవర్ ఫాక్టర్ లో మెరుగుదల ఉండాలని అన్నారు . వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలనీ కోరారు . వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్‌లాల్, వి.తిరుపతిరెడ్డి, టి.మధుసూదన్, సిజిఎంలే కె.తిరుమల్‌రావు, కె.కిషన్, రవీంద్రనాథ్, రాజుచౌహాన్, కెఎస్.గుట్ట , జి.యంలు నా గప్రసాద్, మాధవరావు, శ్రీనివాస్, ఎస్ఈ సివిల్ అంకుస్, కంపెనీ సెక్రటరి కె.వెంకటేశం , డిఈ (ఐటీ) కె.అనిల్ కుమార్, డిఈ(టి) శ్రీధరచారి పాల్గొన్నారు.

నాస్తిక సమాజం మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కేంద్రంలో జరుగు భారత నాస్తిక సమాజం మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం భారత నాస్తిక సమాజం మూడో మహాసభల గోడ ప్రతులను సాయిని నరేందర్ ఆవిష్కరనలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24న హన్మకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి పిఆర్ రెడ్డి భవనంలో డాక్టర్ జయగోపాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న భారత నాస్తిక సమాజం మూడో మహాసభలను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ చార్వాక, గుమ్మడి రాజుల సాంబయ్య, పటేల్ వనజ, గుత్తికొండ చక్రధర్, చాపర్తి కుమార్ గాడ్గే, తాడిశెట్టి క్రాంతి కుమార్, కూనూరు రంజిత్ గౌడ్, జెజె.స్వామి, సుందర్‌రామ్, మాదాసుసురేష్, తాటికొండసద్గుణ, అరుణలు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని గురువారం మండల ప్రత్యేక అధికారి, డిడబ్ల్యూఓ మధురిమ సందర్శించి పనులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధి స్తున్న బోధన విధానాన్ని తిలకించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను వివరించగా, ప్రాంగణంలో ఉన్న చెట్లను కొట్టివేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తరగతి గది వెనుక వైపున ఉన్న గుంతను పూడ్చి వేయాలని పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్‌ను ఆదేశించారు. విద్యు త్తు, ఫ్లోరింగ్, హ్యాండ్ వాష్ నిర్మాణాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎంపీడీవో ఫణి చంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిగా బాధ్యతల స్వీకరణ

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన మధురిమను ఎంపీడీవో ఫణి చంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలాధికారుల సహకారంతో మండలానికి మంచి పేరు తీసుకువస్తానని ప్రత్యేక అధికారి తెలిపారు.

అసిస్టెంట్‌కుక్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులోని గొల్లకిష్టంపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్‌పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో అప్పన వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 15 నుండి 16వ సాయంత్రం 5గంటల లోపు మండల విద్యావనరుల కేంద్రంలో బయోడాటాతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారులు 7వ తరగతి విద్యార్హత, 18 నుండి 45ఏళ్ల లోపు మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. వంటల్లో ప్రావీణ్యత కలిగిన వేలేరు మండలవాసులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

మల్లారం గ్రామ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని మల్లారం గ్రామ అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీని శుక్రవారం నియామకం చేసినట్లుగా కాటారం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి యాదవ్ తెలిపారు. అధ్యక్షుడిగా వేముల శేష యాదవ్, ఉపాధ్యక్షుడుగా వేముల నరేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సింగవేన సమ్మయ్య యాదవ్, కార్యదర్శిగా పర్సవెన చిన రాజయ్య యాదవ్, కోశాధికారిగా మేకల హరీష్ యాదవ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యాదవులు ఐక్యత చాటి, యాదవుల నుంచి ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, మండల గౌరవ అధ్యక్షుడుగా యాధండ్ల రస్మన్న యాదవ్, డివిజన్ యూత్ నాయకుడు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ తోపాటు పలువురు యాదవులు పాల్గొన్నారు.

ప్రీతం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నాగరిగారి ప్రీతం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం (నేడు) ఉదయం 10:30 లకు గాంధీ భవన్ కు తరలివచ్చి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.ఎస్సీ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో దళిత కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని భుజాలపై మోసిన తీరును, ఆయన చేసిన కషిని ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం గమనించి పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా ఉన్నత స్థాయి పదవులు దక్కుతాయని ఆయన చెప్పిన మాటలను ఈరోజు నెరవేర్చిన ప్రీతం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి, రాష్ట్ర అధిష్టానానికి కతజ్ఞతలు తెలిపేందుకు తరలిరావలన్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు జయశంకర్ జిల్లా నలుమూలల నుండి అన్ని మండలాల ఎస్సీ విభాగం మండల బాధ్యులు నాయకులు కార్యకర్తలు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల ఎస్సీసెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని రద్దు చేయాలి

ఐదవ రోజు కొనసాగిన ఏఐటీయూసీ రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-కోల్‌బెల్ట్ :

బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని రద్దు చేయాలని ఆకాంక్షిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం ఎదుట తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి ఐదరోజుకు చేరుకున్నాయి. ఐదో రోజు దీక్షకు కేటికే ఓసీ-2, ఏరియా హాస్పిటల్ ఫిట్ కమిటీ సభ్యులు కూర్చోనగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ దండలు వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన బొగ్గు బ్లాక్ ల వేలాన్ని రద్దు చేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణికే అప్పగించాలని, గతంలో వేలం వేసిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ తిరిగి సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మాతంగి రాంచందర్, సుధాకర్‌రెడ్డి, సికిందర్ సింగ్, తాళ్ల పోశం, రాయ నర్సు, క్యాథరాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు..

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :



సింగరేణి డైరెక్టర్ పా ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గురువారం ఏరియాలోని కేటీకే-1 ఇంక్లైన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ద్వారా కార్మికుల్లో ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే త్వరితగతిన గుర్తించి , మెరుగైన వైద్య సహాయం పొందడానికి అవకాశం ఉంటుందని యాజమాన్యం ముఖ్య ఉద్దేశ్యం. ఈకార్యక్రమంలో గని మేనేజర్ వెంకట్రావు, సేఫ్టీ ఆఫీసర్ ఎస్ఎన్ . పాండే, సీనియర్ పిఓఎస్ సాధన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ..

నవతెలంగాణ-మల్హర్ రావు/మహదేవ్‌పూర్



మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈక్రమంలో కాటారం మండలంలోని గారెపల్లి గ్రామానికి చెందిన చీమల సులోచన అనారోగ్యంతో బాధప డుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దష్టికి తీసుకపోయారు.వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. ఇందుకు బాధితుని కుటుంబం మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సోదర భావంతో స్నేహపూర్వక వాతావరణంలో విద్యనభ్యసించాలి: సివిల్‌జడ్జీ జయరాంరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సోదర భావంతో స్నేహపూర్వక వాతావరణంలో విద్యనభ్యసించాలని సీనియర్ సివిల్ జడ్జీ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.జయరాంరెడ్డి అన్నారు. విద్యాలయాల్లో ర్యాగింగ్‌కు చోటు ఇవ్వకూడదని విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సివీల్ జడ్జీ జయరాం హాజరై మాట్లాడుతూ విద్య నేర్చుకోవడంతోపాటు చక్కని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, విద్యార్థులు సోదర భావంతో, స్నేహపూర్వక వాతావరణంలో చదువులు కొనసాగించాలన్నారు. ఒకరిని ఒకరు ర్యాగింగ్ చేసి బాధపెడితే అది సంస్కారం కాదన్నారు. విద్యార్థులు డ్రగ్స్ ను అలవాటు చేసుకోకూడదని, మైనర్లు వాహనాలు నడపకూడదని తెలిపారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే జీవితాలు విచ్ఛిన్నం అవుతాయన్నారు. ఎవరికి ఆపద వచ్చినా కూడా జిల్లా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, న్యాయవాది మచ్చ వసంత, అధ్యాపకులు, విద్యార్థులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులలో వేగం పెంచాలి: కలెక్టర్ రాహుల్‌శర్మ





నవతెలంగాణ-భూపాలపల్లి

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచి రైతులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో చిన్న కాళేశ్వరం పనుల పురోగతిపై ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, మేఘ కంపనీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులలో వేగం పెంచాలని వీరపూర్ చెరువు, మందిరం చెరువు ఆయకట్టు సర్వే పనులను ఆదివారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. బీర సాగర్ పంపు హౌస్ లో పంపుల మరమ్మత్తులకు కావలసిన పరికరాలను తెప్పించి పనులు పూర్తి చేసి జూలై మాసం చివరి కల్లా నీటిని ఎత్తి పోయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంప్ హౌస్ ముంపునకు గురికాకుండా చేపట్టిన రక్షణ చర్యల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి నుండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు రావడానికి ఇసుక తొలగింపునకు మైనింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని, బీర సాగర్ పంప్ హౌస్ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి అయ్యాయని, గారేపల్లి పంప్ హౌస్ వద్ద నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు కావలసిన ట్రాన్స్ఫార్మర్స్, మెటీరియల్ తెప్పించి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు.రెండు పంప్ హౌస్ ల అప్రోచ్ కెనాళ్ల, ప్రధాన కాల్వలు పూర్తిచేయాలని తెలిపారు. మల్హర్ మండలం రుద్రారం చెరువు కట్ట పనులు, గారేపల్లి పంప్ హౌస్ నుంచి ఆదివారం పేటచెరువు వరకు పైపులైను నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఈసీజన్ లో మొదటి విడత పనులు పూర్తి చేసి పంటలకు నీరందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్సూర్, ఆర్డీవో మంగిలాల్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మహదేవ్‌పూర్, కాటారం తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి

డిజిటల్ బోధన తరగతులు నిర్వహించాలి

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలు అందించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ వంటి మొక్కలు నాటించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థి యూనిఫామ్ ధరించకపోవడంతో యూనిఫామ్ ఎందుకు వేసుకోలేదని కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు తన పుట్టినరోజని శివాజీ అనే విద్యార్థి తెలుపగా విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టివిని పరిశీలించారు. డిజిటల్ టివి ద్వారా విద్యార్థులు పాఠాలు వినేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 10 పాఠశాలలో హెచ్ డి ఎఫ్ సి సిఎస్ఆర్ నిధులతో 10 టివిలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా విద్యాబోధన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన, నాణ్యమైన విద్యాబోధన చేయాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో మరమ్మత్తు పనులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభించి మూడు నెలలైనా ఎందుకు పూర్తి చేయలేకపోయారని, తక్షణమే పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, ఈ వారంలో మూడు రోజులు కోడిగుడ్లు అందించాలని ఆయన సూచించారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, మున్సిపల్ చట్టం ప్రకారం పరిశుభ్ర త చేపించే బాధ్యత మున్సిపాలిటీదేనని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఆవరణలో వ్యర్థాలను, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదలను నియంత్రించాలి: అదనపు కలెక్టర్



నవతెలంగాణ- భూపాలపల్లిటౌన్

జనాభా పెరుగుదలతో పాటు భూమి పెరగదని వ్యవసాయ రంగ భూమిని ఇతర రంగాలకు వినియోగించడం వల్ల ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గి ఆహార సంక్షోభం ఏర్పడుతుందని అడిషనల్ కలెక్టర్ కె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక నగరపాలక కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరం సరియైన సమయంలో గర్భధారణ, గర్భముల మధ్య మూడు సంవత్సరాల అంతరం తల్లి బిడ్డలకు క్షేమదాయకం అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల సమన్వయంతో కుటుంబ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు గ్రామాలలో కుటుంబ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాల ద్వారా నియంత్రించాలని, జనాభా పెరుగుదల చక్రవడ్డీ వలె పెరిగి ఆకలి, నిరక్షరాస్యత, నిరుద్యోగం వంటి అనేక సమస్యలకు దారితీసి దేశాభివద్ధి కుంటుపడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వల్ల జనాభా పెరిగే అవకాశం ఉందని, జిల్లా ఉన్నత అధికారుల సమన్వయంతో గ్రామాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాల ద్వారా జనాభా పెరుగుదల అవగాహన కార్యక్రమాలు చేపట్టి జనాభా పెరుగుదలను అరికట్టాలన్నారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఆరోగ్య సేవలు అందించిన ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్ సూపర్ ఇండెంట్ డా, కోడూరి నవీన్ కుమార్ డాక్టర్ అనీషా బేగం డాక్టర్ ఎం మౌనిక డాక్టర్ ఏ.అనూష, బి.పద్మజారాణి, ఏ మురళీధర్ రెడ్డి, ఎస్.పుష్ప, ఎం కవిత లను శాలువాలు కప్పి మెమోంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శీదేవి, డాక్టర్ ఉమాదేవి డాక్టర్ నాగరాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, వి.రాజయ్య, ఆరోగ్య విద్యా బోధకులు శ్రీదేవి, జిల్లావ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పదవులు కోరుకుంటే రావు.. ప్రజల మనసులో ఉంటేనే వస్తాయి..

మాజీ ఎంపీపీ బి.రాణీబాయి రామారావుకు వీడ్కోలు, సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



నాయకులకు పదవులు కోరుకుంటే రావని, ప్రజల మనసులో ఉంటేనే పదవులు అవే వస్తాయని, గ్రామాలల్లో చేసిన అభివృద్ధి పనులే శాశ్వతంగా ఉంటాయని, మహదేవపూర్ మండల తాజా మాజీ ఎంపీపీ బి.రాణీబాయి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వాసవీనగర్ లో కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల కష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సమావేశంలో మాజీ ఎంపీపీ బి.రాణీబాయి రామారావు పాల్గొన్నారు. ఎంపీపీ బి.రాణీ బాయి రామారావు మాట్లాడుతూ... అతిగా ఆరాట పడితే... మనం కోరుకుంటే పదవులు రావని, మంచితనం, సేవాగుణం ఉండి ప్రజల మనసుల్లో ఉంటేనే పదవులు వస్తాయన్నారు. మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం, అభివద్ధికి కషి చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుచూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని మండలంలోని ప్రధాన సమస్యలపై నివేదికలు తయారు చేసి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని మాజీ ఎంపీపీ బి. రాణీబాయి రామారావు సూచించారు. నాయకులకు పదవులు శాశ్వతం కాదని, పదవి లేకున్నా ప్రజలతో మమేకమై పని చేస్తే భవిష్యత్తు ఉంటుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమిష్టిగా పని చేసి సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవుల్ని హస్తగతం చేసుకోవాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా మండల అభివద్ధికి కషి చేశామని, సుమారు 15 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయితీల్లో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు, పాఠశాల అదనపు గదులు, అంగన్ వాడి భవనాలు, హైమాస్ లైట్లు, బోరు బావులు, పార్క్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయిన రైతులకు, పంట భూములు ముంపుకు గురవుతున్న రైతులకు అండగా ఉండి నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేద్దామన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేపట్టిన చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కషి చేయాలన్నారు. మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీ, మాజీ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు సమన్వయంతో ప్రజా సంక్షేమం కోసం కషి చేద్దామని మాజీ ఎంపీపీ బి.రాణీబాయి రామారావు అన్నారు. మాజీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ లను మాజీ చైర్మన్ గుడాల కష్ణమూర్తి ఘనంగా సన్మానించారు.ఈ క్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు కడప రాజయ్య, రాజేశ్వర్ రావు, తెలంగాణ ఉద్యమకారులు ఆనకార ప్రభాకర్ జాడి గట్టయ్య, కోలా అశోక్ యాదవ్, పోత రమేష్, బిజెపి నాయకులు శ్రీమన్నారాయణ, కాంగ్రెస్ నాయకులు బాబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య కు సన్మానం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో అన్నారం తాజా మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ దళిత వర్గాల నుండి రాజకీయంగా నిలదొక్కుకుంటూ అన్నారం గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా, అదేవిధంగా ఎంపీటీసీగా గెలుపొంది మండల కేంద్రంలోని దళితుల్లో చెప్పుకోదగ్గ వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని, సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటూ ఈ స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయమని, మండల కేంద్రంలో దళితులపై వివక్ష చూపిస్తున్న తీరును ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సహించేది లేదని, గత పది రోజుల క్రితం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వేసిన శిలాఫలకాల్లో మండలంలోని దళితుల పేర్లు లేకపోవడం వారి యొక్క అహంకారానికి నిదర్శనమని, మండల అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వహిస్తున్న మా దళిత వర్గాలపై వివక్ష తగదని వెంటనే శిలాఫలకాలపై ఉన్నటువంటి వారి పేర్లతో సహా దళితుల పేర్లు కుడా తప్పకుండా వచ్చే విధంగా అధికారులు చూడాలని లేని పక్షంలో ఈ వివక్షని సహించేది లేదని బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ధర్మయ్య, జక్కయ్యలు మాట్లాడుతూ మండల కేంద్రంలో మంచినీళ్ల దుర్గయ్య అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానంలో ఉండాలని రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు చేపట్టాలని పేర్కొన్నారు. చివరగా మంచినీళ్ల దుర్గయ్య మాట్లాడుతూ సమాజంలో వివక్ష సహించేది లేదని నేను ఏ పార్టీలో ఉన్నా నా దళిత వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తానని, నాకు సన్మానం చేస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మోతే సమ్మయ్య, తూటిచర్ల దుర్గయ్య, నల్ల బూగ ధర్మయ్య, తారాచంద్, లింగాల కోటి, బెల్లంపల్లి ప్రవీణ్, చింతకుంట్ల సదానందం, కొలుగూరి శ్రీకాంత్, చింతకుంట్ల సాయి, కొలుగూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దులపల్లిలో..

మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో అన్నారం తాజా మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య పదవీ విరమణ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. .ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కోరళ్ల సునీత సురేందర్, తాజా మాజీ ఉపసర్పంచ్, నిట్టూరి సుజాత రాకేష్, మాజీ పూతల దుర్గయ్య, సీనియర్ నాయకులు కోరళ్ల బానయ్య కాంగ్రెస్ నాయకులు బి. శ్యాంసుందర్‌సమ్మయ్య , వంశీ, సడవళి, సమ్మయ్య, రవి, వెంకయ్య, సంతోష్, సమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు

అయిత ప్రకాష్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-టేకుమట్ల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, మండల నాయకులు సట్ల కొమరయ్య, దొంతుల శ్రీనివాస్, వైనాల యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరికి గాయాలు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి చిన్న లక్ష్మయ్య (48) అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ఎదురుగాగ వస్తున్న కాటారం మండలానికి చెందిన ఆతుకూరి పోచయ్య వాహనాన్ని ఎదురెదురుగా ఢీకొనడంతో వెంటనే లక్ష్మయ్యకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కుటుంబ సభ్యుల వేడుకోలు..

నవతెలంగాణ-చిట్యాల:



తన కుటుంబ పోషణ కోసం గీత కార్మికుడిగా తన తండ్రి నుండి సంక్రమించిన వృత్తి నిర్వర్తిస్తూ వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి వెన్ను పూస విరిగి పూర్తిగా పనిచేయ కపోవడంతో మంచానికే పరిమితమైన ఓ గీతా కార్మికుడి దీనగాథ. కుటుంబం గడవాలంటే పిల్లల్ని చదివించాలంటే ఆర్థిక పరిస్థితులు అడుగంటి పోవడంతో పేద గీతా కార్మికుడికి జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారింది. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న సంఘటన మండల కేంద్రంలోని గీతా కార్మికుడు గుర్రపు గట్టయ్య ఆవేదన.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు గట్టయ్య గత సంవత్సరం క్రితం గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కింద పడటంతో వెన్నుపూస బొక్క ఇరగడంతో ఆసుపత్రి ఖర్చులకోసం అతనికున్న ఒక్క ఎకరం భూమిని అమ్ముకొని సర్జరీ చేయించుకున్నారు అయినా కూడా ఏమాత్రం స్పర్శ రాకపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీనమైన స్థితిలో కుటుంబ పోషణ భారం అయిపోయింది కుటుంబం గడవాలంటే ఇద్దరు పిల్లలు తల్లి కూలి పని చేయాల్సిందే. కూలి దొరకని నాడు పస్తులు ఉండాల్సిందే.. గట్టయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు, కుమారుడు, కుమార్తె డిగ్రీ చదువుతుంది. కుమారుడు ఇంటర్ చదువుతున్నారు, వారిని చదివించే స్థోమత లేకపోవడంతో వారు ఇంటి దగ్గరే కూలి పని చేసుకుంటూ వచ్చిన రూపాయలతో నెల నెల తన తండ్రిని ఆసుపత్రిలో చూపిస్తూ మందులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. తాడి చెట్లు ఎక్కుతేనే కుటుంబ పోషణ కొనసాగేది వెన్నుపూస విరగడంతో మంచానికి పరిమితం కావడంతో ఆరోగ్యాన్ని నయం చేసుకోవడం కోసం తన వద్ద ఉన్న ఎకరం భూమి అమ్మినా ఆరోగ్యం నయం కాలేదు. మంచానికి పరిమితమయ్యాడు. ప్రతి నెల ఆసుపత్రి ఖర్చులకు ఇంట్లో ఖర్చులు వెళ్లాలంటే గీత కార్మికుని భార్య రోజువారి కూలికి వెళ్తేనే జీవనం గడుపుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం తనకు ఎలాంటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని ఎలాగైనా గీతా కార్మికుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సాయం అందజేయడం కోసం జిల్లా, రాష్ట్ర నాయకులు కృషి చేయాలని ఆకార్మికుడు కుటుంబ సభ్యులు గీతా కార్మికులు వేడుకుంటున్నారు.

నేడు మండలాల్లో సింగిల్ ఫేస్ సరఫరా..

విద్యుత్ ఏఈ శ్రీకాంత్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

నేడు(శుక్రవారం) 132 కేవీ మంథని నుండి 132 కేవీ కాటారం వచ్చే లైన్ యొక్క మరమ్మత్తుల కారణంగా కాటారం కొయ్యూరు, మహదేవ్‌పూర్ పలిమల మండలాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కేవలం సింగిల్ ఫేస్ సప్లై మాత్రమే ఉంటుంది. కావున వినియోగదారులందరూ సహకరించాలని మహదేవ్‌పూర్ విద్యుత్తు ఏఈ శ్రీకాంత్ తెలిపారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
శుక్రవారం జులై 12, 2024
www.navatelangana.com

కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



నవతెలంగాణ-జనగామ

కుటుంబ నియంత్రణ ఆవశ్యకత పైన విస్తృతస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లావైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా విపరీతంగా పెరగకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయిలో ఆశ, ఏఎన్ఎం ల పాత్ర చాలా కీలకమన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వచ్ఛందంగా పాటించిజనాభా పెరగకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలన్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో మన జిల్లాను మొదటి స్థానం లో నిలబెట్టేందుకు కృషి చేసిన వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లాలో ఉన్న మారుముల ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ పైన ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే ప్రతీ గర్భిణీ కి న్యూట్రిషన్ ఫుడ్ మీద అవగాహన కల్పించాలన్నారు. కుటుంబ నియంత్రణ కు సంబంధించిన ఆపరేషన్లసంఖ్య మరింత పెరిగేలా కృషి చేయాలన్నారు.

అనంతరం కుటుంబ నియంత్రణ కార్యక్రమములో విశేష సేవలందించిన జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలరావు, సర్జన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, వైద్యాధికారులు రవి, విష్ణు, సామాజిక ఆదర్శ అధికారి ఎంఎం.రహమాన్, నీలిమ, సురేశ్, వెంకన్న తదితరులకు బహుమతి మెమెంటో ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ హరీష్ రాజ్, కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీ దేవి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్లు రవిందర్ గౌడ్, కరుణాకర్ రాజ, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వోలు డాక్టర్ సుధీర్, డాక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు



నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందుఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు కోరారు. గురువారం టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా జనగామ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, డిఏ బకాయిల పెంపు, పిఆర్సి అమలు కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ఏడాదిన్నర కాలంగా కొనసాగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ సజావుగా సాగడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషిని అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఇప్పటికే బకాయి పడ్డ 5వ విడతల కరువు భత్యాన్ని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలన్నారు. పీఆర్సీ నివేదికను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న అన్ని బిల్లులను తక్షణమే చెల్లించాలని అన్నారు. జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన పాఠశాలలకు ఉచిత విద్యుత్ సర్వీస్, పర్సన్స్ నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : రాష్ట్రంలోని అన్నిప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో, మోడల్ స్కూళ్లలో, కేజీబీవీ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం, స్కావెంజర్ల నియామకం చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం మండలం లోని నవాబుపేట పాఠశాలలో యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ, మండల అధ్యక్షులు భాస్కర్, నర్సింహులు, నవీన్‌లు పాల్గొన్నారు.


విద్యారంగ సమస్యలపై ఛలో కలెక్టరేట్ : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే ఛలోకలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం కోరారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాలలో కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.7500 కోట్ల ఫీజ్ రీయంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉన్నవని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులకు మౌళిక సదుపాయాలు లేవన్నారు. ఎస్ఎంహెచ్ వసతి, ఎస్సీ, ఎస్టీ, గురుకులాలకు పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అన్నీ మండల కేంద్రాల్లో ఇంచార్జీ ఎంఈఓ లతో కాలం గడుపుతున్నారని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం స్పందించి సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ ముట్టడిలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాకన్న రాథోడ్, ఆర్య, ఇందు, దివ్య, లహరి, అపర్ణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జెడి



నవతెలంగాణ-జఫర్‌గడ్

గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను మోడల్ స్కూల్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ సరోజినీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనగామ జిల్లా మోడల్ స్కూల్స్ సందర్శనలో భాగంగా జఫర్‌గడ్‌లో మోడల్ స్కూల్ ని పరిశీలించారు. ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందే ఉదయం 9:20 గంటలకు జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎఎంఓ శ్రీమంజరితో కలిసి సందర్శించారు. 2024-25 ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల అవలంభిస్తున్న ప్రణాళికల గురించి వివరించారు. ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిశుభ్రత, వంటి పలు విషయాలు పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల బోధన ప్రణాళికలు, లెసన్ ప్లాన్స్, టీచింగ్ డైరీస్, వార్షిక ప్రణాళికలు, ఎఫ్ఎఫ్ఎ పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రత్యేకించి పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా కలిసి మాట్లాడారు. చివరగా మోడల్ స్కూల్ పని విధానాన్ని అభినందించి ఇంకా మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డి శ్రీకాంత్, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు



నవతెలంగాణ-జనగామ

సిద్దిపేట, వరంగల్, భద్రాచలం లో న్యాయవాదులపై జరిగిన దాడులు, పోలీసుల అవమానకర చర్యలు, అక్రమ కేసులను నిరసిస్తూ జనగామ కోర్టులో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగందుల చంద్రఋషి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు గేటు వద్ద నిరసన తెలిపారు. న్యాయవాదులపై పోలీసుల జులుం నశించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం కోర్టు సమావేశ హాలులో జరిగిన సమావేశంలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. సిద్దులు. సీనియర్ న్యాయవాదులు జాన్ రెడ్డి, నాగరాజు శర్మ శ్రీరాం శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ స్వామి, పానుగంటి శ్రీనివాస్, యుగేందర్, సిద్ధిరాములు, రామకృష్ణ, రాజశేఖర్, మన్నె సత్తయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వని కేంద్రం

- బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయం
- కేసీఆర్ కుటుంబ ఆస్తులు ప్రజల ముందుంచాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- వీరనారి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పదేళ్ల బీజేపీ మోడీ పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చిందా..? ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల మాటేమైందని, ప్రగల్భాలు పలుకుతూ ప్రజల్ని మోసం చేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాముని పేరు చెప్పుకొని రాజకీయాలు చేసే బిజెపి మోడీ ప్రభుత్వం, నిరుద్యోగ యువతకు చేసిన మేలు ఏమీ లేదని, నిరుద్యోగ యువతను రెచ్చగొట్టే ప్రయత్నం మానుకుని, దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వం బీజేపీకి ఉందన్నారు. ఈ ఏడాదికి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి రూ.500 కోట్ల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. 15 ఏళ్లుగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటే నియోజకవర్గం ప్రజలకు నష్టం కలుగుతుందని ఉద్దేశించి, నియోజక వర్గ ప్రజాభివద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ లో చేరానన్నారు. పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలని వంద పడకల ఆసుపత్రి నిర్మించి, తగిన నిధులు సిబ్బందిని ఏర్పాటు చేసే దిశగా విన్నవించినట్లు తెలిపారు. జిల్లాల రీ ఆర్గనైజేషన్ లో భాగంగా నియోజకవర్గ రెవెన్యూగా స్టేషన్‌ఘనపూర్ ఏర్పడిందని డివిజనల్ కేంద్రంగా పరిపాలన కార్యాలయాలు లేకపోగా, ఆశించిన రీతిలో అధికారులు పనిచేయలేక సేవలు అందించలేకపోతున్నారని అన్నారు.

15శాఖల కార్యాలయాలు గుర్తించి ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. సమీకృత కలెక్టర్ కార్యాలయాల తీరుగా డివిజనల్ కార్యాలయ సముదాయం ఏర్పడితే ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. సాగునీటిలో భాగమైన స్టేషన్ ఘనపూర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ ప్రధాన కాలువ లైనింగ్ సరిగ్గా లేక కూడుకుపోయి చివరి వరకు సాగునీరు అందలేని పరిస్థితి ఉందని, ఒక లక్ష 7 ఎక రాల సాగునీరు అందాల్సి ఉండగా కేవలం 20 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, లైనింగ్ మరమ్మత్తులు చేపడితే చెర్లు, కుంటలు నింపే దిశగాచర్యలు చేపట్టనునట్లు పేర్కొన్నారు. ఆరు ప్రధాన రహదారులకు రూ.125 కోట్లతో ప్రతిపాదన అనుమతులు, పంచాయతీరాజ్ ద్వారా నూతన ఏర్పడిన చిల్పూర్, వేలేర్ మండలం కాంప్లెక్స్ కార్యాలయాల నిర్మాణములకు నిధుల గూర్చి విన్నవించగా, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా ప్రతిస్పందించినట్లు పేర్కొన్నారు. ఇవన్నీ రెండు మాసాలలో పనులను ప్రారంభించే విధంగా టెండర్లు పిలిచి త్వరితగిన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యానికి సంబంధించిన వసతుల గాను ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు, అదేవిధంగా పాఠశాలలో మౌలిక వసతులు అందించి దశలవారీగా పనులు పూర్తి చేసే విధంగా చూస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని ప్రజలకు మేలైన తీరుగా సేవలు అందించేందుకు ప్రయత్నం చేస్తానని, రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు కానున్నట్లు తెలిపారు. బిజెపి, బీఆర్ఎస్ రాష్ట్ర అభివద్ధికి ఏమాత్రం సహకరించడం లేదని అన్నారు. ఈ రెండు పార్టీలు తెలంగాణకు ఒరుగపెట్టిందేమీ లేదని, లోకసభ ఎన్నికల ముందు బిజెపి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి ప్రజల మేలుకొరకై సీఎం రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో కుటుంబపాలనతో అవినీతిని పోషించిందని, అహంకారమే ఈ స్థితికి బిఆర్ఎస్ ను తెచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయంలో అవినీతి పెరిగిందని శాఖలు పంచుకొని మరీ అవినీతి చేశారని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత, సంతోష్ 2014 ముందు ఆస్తులు, 2024 తర్వాత ఉన్నఆస్తులను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ కనుమవడం ఖాయమని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నట్లు చెప్పారు. కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.



ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పోగుల సారంగపాణి, మాజీ ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, వెంకటస్వామి, రజాక్, రాజు, ఫాతి కుమార్, నాగరబోయిన యాదగిరి, శ్రీరాములు, తెల్లాకుల రామక్రిష్ణ తోట సత్యం, నీరటి ప్రభాకర్, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, గట్టు రమేష్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విరోచిత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ....

నియోజకవర్గకేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈనాటి యువతకు స్ఫూర్తి చిట్యాల ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటమన్నారు. కులం, అంటరాని తనం, వెట్టి చాకిరని ఉన్న నాటి రోజుల్లో కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ పోరాటాలు, గుత్పెల సంఘం ఏర్పాటు, పంటను కాపాడుకోవడానికి విస్నూర్ రామచంద్రా రెడ్డి దొరకు వ్యతిరేఖంగా పోరాడిన వీర వనితని వర్ణించారు. ప్రజలను విముక్తి చేసేందుకు, గడీలపై తిరుగుబాటు చేసి దున్నేవాడికి భూమికావాలని, వెట్టిచాకిరి విముక్తి చేయాలని, దండు కట్టి భీమిరెడ్డి నర్సింహారెడ్డి అండదండలతో గ్రామగ్రామాన సభలను నిర్వహించి, వీరోచిత పోరాట ఐలమ్మకు దక్కిందని, ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. పేద కుటుంబంలో వెనుకబడిన కులంలో పుట్టినదేనని ప్రాధాన్యత ల భించడం లేదన్నారు. సాయుధ రైతాంగం, తెలంగాణఏర్పాటు, ప్రశ్నించే హక్కు, విప్లవాలకు పురిటిగడ్డ జనగామ జిల్లా అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సార య్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భావి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పొన్న భిక్షపతి, ఉపేందర్, రవి, రాజేష్, రాజశేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెం.174లో గుడిసెలు వేసిన పేదలకు పట్టాలివ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

బచ్చన్న పేట మండలం చినరాంచెర్ల గ్రామ రెవెన్యూ శివారు లో గల 174 సర్వే నెంబర్ ప్రభుత్వ అసైన్డ్ భూములో మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించి ఇండ్ల పట్టాలు ఇచ్చి సహకరించాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. గురువారం సిపిఎం జిల్లా బందం జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్‌లోని 174 సర్వే నెంబర్ ప్రభుత్వ అసైన్డ్ భూమిని గతంలో ఒక ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించుకున్నారన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేసి అక్రమార్కుని చేతిలో నుండి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే వరకు పోరాడి విజయం సాధించామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ప్రధాన వాగ్దానమైన ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల హామీ నేటికీ ఎలాంటి మార్గదర్శకాలు అధికారులకు ఇవ్వలేదన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు వేలాది రూపాయలు ఇండ్ల కిరాయి కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాల పంపిణీ చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకున్న వాళ్లపై స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులు గుడిసెలను కాళీ చేయాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు. పేదల బాధలను, వారి సమస్య అర్థం చేసుకుని వారికి ఇండ్ల పట్టాలి ఇచ్చి కరెంట్, మంచి నీరు, సి సి రోడ్లు, వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోపి, బచ్చన్నపేట మండల ఇంచార్జ్ సుంచు విజేందర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, భూ సాధన కమిటీ కన్వీనర్ పర్వతం నర్సింహులు, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులోనే సీసీఐ పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

- క్వింటాల్‌కు రూ.12 వేలు ప్రకటించాలి
- రైతుసంఘం జిల్లా కార్యదర్శి చందునాయక్



నవతెలంగాణ-జనగామ

రూ. 3 కోట్ల 18లక్షలు వెచ్చించి నిర్మించిన జనగామ వ్యవసాయ మార్కెట్‌లోని కాటన్ యార్డులో సీసీఐ పత్తి కొనుగోళ్లు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందునాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్లో 2006లో రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడం కోసం, పత్తి రైతుల ఆత్మహత్యలు నివారించడం కోసం రూ. 3 కోట్ల 18 లక్షల రూపాయలతో పత్తి యార్డును నిర్మించారన్నారు. మార్కెట్లో పత్తిని కొనుగోళ్లు నిలిపివేసి ప్రైవేటు వ్యాపారులకు దోపిడీకి నిలయా లుగా ఉన్న పత్తి మిల్లులలో సిసిఐ కొనుగోలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. పత్తి మిల్లుల వ్యాపారులు తమ ఇష్టానుసారంగా రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. పత్తి రైతులకు క్వింటాలు పత్తికి రూ. 12వేల మద్దతు ధర ప్రకటించి ఈ సీజన్ నుండే వ్యవసాయ మార్కెట్‌లోని ప్రతి యార్డులోనే సిసిఐ పత్తి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత పన్నేండేళ్లుగా రైతులు పండించిన పత్తి పంటను మార్కెట్ కేంద్రంగా క్రయా విక్రయాలు జరగకపోవడం వలన రైతులు నిలువు దోపిడీకి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కేంద్రంగా సిసి ఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వేబ్రిడ్జికాంటాలో రీడింగ్‌లు మార్చి అనేక అవకతవకలకు పాల్పడుతూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేటుపత్తి మిల్లుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు మిల్లులలో రెండు శాతం కమిషన్ కట్టింగ్ చేయడం, తేమ ఎక్కువ ఉన్నది అనే పేరుతో రేటు తగ్గించి కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపోతున్నారని అన్నారు. ముఖ్యంగా చిల్లర కాంటాలు సీజ్ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సీజన్ నుండే వ్యవసాయ మార్కెట్లో ఉన్నటువంటి పత్తి యార్డు కేంద్రంగా సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పత్తి పంటను కొనుగోలు చేయాలని లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, నాయకులు కర్రె సత్తయ్య, కర్రె బీరయ్య, రాములు, రామచోక్యం పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుటశవంతో ధర్నా

- కుమార్తెను తండ్రి హత్యచేశాడని ఆందోళన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామ శివారు మారేపల్లిగూడెం గ్రామానికి చెందిన శైలజ అనే బాలికను తండ్రి శివకుమార్ చంపాడనే అనుమానంతో బంధువులు గురువారం పోలీస్ స్టేషన్ ఎదుట శవంతో ధర్నా చేపట్టారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మారేపల్లిగూడెంకు చెందిన శివకుమార్ మొదటి భార్యకు శైలజ అనే అమ్మాయి జన్మించింది. రెండేళ్ల క్రితం మొదటి భార్య చనిపోగా, శైలజను జాఫర్ ఘడ్ మండలం కేజీబీవీ గురుకులంలో పదవ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. శివకుమార్ జీవనోపాధి కోసం హైదరాబాదులో పనిచేసుకొని జీవిస్తున్నాడు. శైలజకు వారం రోజులక్రితం జ్వరం రావడంతో హైదరాబాదులో ఉన్న తండ్రి శివకుమార్ వద్దకు వెళ్లినట్లు తెలిపారు. అనారోగ్యంతో హైదరాబాద్ కు వెళ్ళిన శైలజ బుధవారం మృతి చెందింది. ఆమె మతికి తండ్రి శివకుమార్ కారణమంటూ బంధువులు అనుమానిస్తుండగా, ఆయన వెంటనే పోలీస్ స్టేషన్ వచ్చి విషయాన్ని చెప్పి రక్షణ కల్పించాలని పోలీసుల్ని ఆశ్రయించాడు. పోలీసుల రక్షణ కొరడంతో మరింత అనుమానం వచ్చి శైలజ మృతదేహాన్ని పోలీస్ స్టేషన్ ఎదుట ఉంచి బంధువులు ధర్నా చేపట్టారు. స్థానిక ఎస్సై రాజేందర్ ఎంత నచ్చజెప్పినా వినకపోగా, జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ చిలుపూర్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని, పూర్తిస్థాయి విచారణ చేస్తామని చెప్పినా వినకుండా, రాత్రి పొద్దు పోయే వరకు కూడా శవాన్ని అక్కడే ఉంచారు.

వరి సాగులో వెదజల్లే పద్ధతిని అలవర్చుకోవాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

వరి సాగులో వెదజల్లే పద్ధతిని రైతులు అలవర్చుకొని అధిక దిగుబడులను పొందాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వినోద్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని విసునూరులో ఆ గ్రామానికి చెందిన బర్ల యాకయ్య వ్యవసాయ సాగులో వెదజల్లే పద్ధతిని అనుసరించడంతో పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి సాగులో వెదజల్లే పద్ధతి అనుసరిస్తే కూలీల కొరత తగ్గుతుందని, పెట్టుబడును తగ్గుతాయని, కలుపు సమస్యను నివారించవచ్చని తెలిపారు. పెద్ద చల్లే పద్ధతితో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముత్తినేని వెంకటేష్, రైతులు బాలగాని కుమార్ రాములు జనార్ధన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రయివేట్ పాఠశాలలు ఇష్టారీతిన చదువు పూర్తి అయిన విద్యార్థుల నుంచి అధిక సంఖ్యలో వసూళు చేస్తున్నారని బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి విమర్శించారు. నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, కొలనుపాక శరత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం విద్యాశాఖ నోడల్ అధికారికి కలిసి పలు ప్రైవేట్ పాఠశాలలపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు మునిగాల పవన్, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్, గుండె రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

బాసర తరహాలో బమ్మెరలో విద్యాభ్యాసం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

బాసర తరహాలో బొమ్మలలో విద్యాభ్యాసాన్ని అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లు అన్నారు. టూరిజం ప్యాకేజీ లో మండలంలోని బమ్మెర స్మారక మందిర నిర్మాణ పనులపై గురువారం జిల్లా స్థాయి ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పోతన పుట్టిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కావడం ఆనందంగా ఉందన్నారు. బమ్మెరను అన్ని రంగులతో టూరిజం హబ్ గా తీర్చి దిద్దుతామని తెలిపారు. పర్యాటకులతో పోతన స్మారక మందిరం సందడిగా మారెందుకు ఆహ్లాదకరమైన వాతావరణన్ని కల్పిస్తామని. పోతన రచనలు భావితరాలకు స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు. 80శాతం పోతన స్మారక మందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయని రెండు నెలల్లో మిగిలిన 20 శాతం పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు.

రెండు నెలల్లో పనులు పూర్తి : కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

టూరిజం ప్యాకేజీ లో పోతన స్మారక మందిర నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తి చేయించే విధంగా అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అధికారులకు సూచించారు. 20 రోజుల్లో 22 అడుగుల అతిపెద్ద పోతన విగ్రహాన్ని పోతన స్మారక మందిర ఆవరణలో ఏర్పాటు చేస్తామన్నారు. బమ్మెరకు ప్రత్యేక చరిత్ర ఉందని, పోతన మాత్యుడు ఈ ప్రాంతంలోపుట్టడం అభినందనీయమన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లు పోతన స్మారక సమాధి తో పాటు పోతన వ్యవసాయ బావి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంటెక్ సంస్థ అధినేత ప్రొఫెసర్ పాండురంగారావు, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న నాయక్, ఆర్ అండ్ బి ఎస్ సి నాగేంద్రరావు, ఈ ఈ హుస్సేన్, డి ఈ జీవన్ కుమార్, హౌసింగ్ ఈఈ దామోదర్ రావు, దేవాదుల ఈఈ ప్రవీణ్, టూరిజం శాఖ జిల్లా అధికారి వెంకటరెడ్డి, పురావస్తు శాఖ అధికారి శంకర్, వర్ధన్నపేట ఏసీబీ అంబటి నరసయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డి ఈ రామలింగా చారి, ఏ ఈ సమంత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, తహసిల్దార్లు శ్రీనివాస్, హుస్సేన్, అంజయ్య ఎంపీడీవో రాములు తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మహబూబాబాద్
శుక్రవారం జులై 12, 2024
www.navatelangana.com

బాలిక ఆత్మహత్య యత్నానికి కారణమైన ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్‌సీవో కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజన బాలిక ఆత్మహత్య యత్నానికి కారణమైన కేసముద్రం గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ స్వప్నను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ సి ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్సిఓ రాజ్యలక్ష్మీ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ ఘటనకు కారణమైన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులతో కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సూర్యప్రకాష్ గంధసిరి జ్యోతి బస్సు భాను సింహాద్రి కుండ్ల రాకేష్ రాజేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 మేయిన్స్‌కు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మేయిన్స్ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీస్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.మేయిన్స్ కు అర్హత సాధించిన ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 19 తేదీ లోగా www.tgbc-studycircle.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.హైదరాబాద్, ఖమ్మం జిల్లాలలో 75 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీ సెంటర్ కు 150 మంది చొప్పున శిక్షణ ఇస్తున్నట్లు, కోచింగ్ వ్యవధిలో ప్రతి అభ్యర్థికి నెలకు రూ.5000 రూపాయల చొప్పున స్టైఫండ్ (బుక్ ఫండ్ రవాణా తో సహా) మంజూరు చేయనున్నట్లు ఆయన వివరించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 040-24071178 సంప్రదించాలని ఆయన కోరారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అకారణంగా లంబాడీ యువకుడి పై చేయి చేసుకున్న తొర్రూరు ఎస్సై, పాలకుర్తి ఎమ్మెల్యే పిఏ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని భోజ్యా తండా పరిధిలోని ఈదులకుంట తండాలో సురేష్ బాబును పరామర్శించారు ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత గిరిజనులపై రక్షణ లేకుండా పోతుందని, దళిత ఎస్సై మరణం సంఘటన మరువక ముందే లంబాడీ యువకుడు పై చిత్రహింసలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ పిఎస్ పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మంగిలాల్ నాయక్, జిల్లా నాయకులు శ్రీను నాయక్, సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ఎంసిపిఐ జిల్లా నాయకులు అరుణ్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా నాయకులు శివవర్మ నాయక్, రాములు, రాజేందర్, రవీ, సరోజ, ధ్వలి తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారులు వేయాలి

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టు

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రం పూల బజార్‌లోని తమ వీధి బురదతో అధ్వాన్నంగా మారిందని, వెంటనే అంతర్గత రహదారులు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని పట్టణానికి చెందిన ఓ యువకుడు పెట్టిన పోస్టు స్థానికంగా హల్చల్ చేసింది. సోషల్ మాధ్యమాల్లోనే సదరు యువకుడు నేరుగా జిల్లా కలెక్టర్, స్థానిక మునిసిపల్ కమిషనర్‌లకు వాట్సప్ ద్వారా పోస్టు చేయటం పట్టణంలో చర్చనీయాంశమైంది. మరిపెడ పట్టణంలోని అంతర్గత రహదారులు చిన్న వానకే బురద మయంగా మారి కనీసం నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉందని, ప్రధానంగా పాఠశాలలు, జనావాసాలు ఉన్న ప్రాంతాల్లో కూడా అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితిలో మరిపెడ పట్టణం ఉందని వాపోయాడు. ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా పట్టింపు లేదని వెంటనే అధికారులు స్పందించకుంటే కుటుంబ సభ్యులం మొత్తం ఆత్మహత్య చేసుకుంటానని ఆ కాలానికి చెందిన మహమ్మద్ ముక్తార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ హెచ్చరించారు.

కన్యా తండాలో బురదరోడ్లు..

మరిపెడ మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు పరిధిలో అంగన్‌వాడీ బడి వెనకాల ఎన్నో ఏళ్ల కానుండి స్థిర నివాసం ఉంటున్న సంచార జాతుల గుడిసెలకు సరైన రోడ్లు వసతి లేదని ఆ గుడిసేవాసులు శ్రీశైలం కనకమ్మ, బానోతు మంగి, శ్రీశైలం సోనీ లు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ..గత ఆరు సంవత్సరాల నుండి స్థలాలు కొనుక్కొని ఇక్కడే నివాసం ఉంటున్న మాకు ఎలాంటి సౌకర్యాలు లేవని తెలిపారు. గత ఎన్నికల ముందు రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని, ఎన్నికల అనంతరం ఎవరు కూడా మా కాలనీ వైపు కన్నెత్తి చూడటం లేదని గుడిసవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 15 ఇండ్లు 50 మంది జనాభా గలిగిన ఒక బజారు కు పోవటానికి సరైన రహదారి లేదని బురద మడుగులతో ఉందని పేర్కొన్నారు. పిచ్చి చెట్లు వేపుగా పెరిగి పాములు, తేళ్లు విపరీతంగా వస్తున్నాయన్నారు. విద్యుత్ స్తంభాలు నాటారు గాని వాటికి వైర్లు తీయలేదని పేర్కొన్నారు. ఇట్టి విషయంపై పలుమార్లు స్థానిక వార్డు కౌన్సిలర్ కు అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మా గుడిసెలకు తాత్కాలిక రోడ్లను వేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తే మూల్యం చెల్లించక తప్పదు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పథకాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నాడు. గురువారం మానుకోటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఓడి పోయామనే కడుపుమంటతో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురుద జల్లుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ ధర్నాలు రాస్తారోకోలు అంటూ పిచ్చిపట్టినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. పొద్దున లేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించందే నిద్రపోని బీఆరెస్ బ్యాచ్ ను ఎర్రగడ్డలో చికిత్స చేర్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యధిక నిధులు కేటాయించి విద్యా, వైద్యా వ్యవస్థలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కీష్టమూర్తి, గంగాధరి బాలరాజు, తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుడు గుంజె హన్మంతు, భరత్‌లు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని పరిశీలించిన అదనపు కలెక్టర్..

నవతెలంగాణ- దంతాలపల్లి



మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనకాల గల భూమిని సోషల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ అనుమతుల కోసం పరిశీలించారు.మండలంకు సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఉండగా స్కూల్ నిర్వహణకు ప్లేస్ లేకపోవడంతో మరిపెడలో నిర్వహిస్తున్నారని అప్లికేషన్ లో మాత్రమే నర్సింహులపేట సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఉందని నిర్వహణ మాత్రం మరిపెడలో నిర్వహిస్తున్నారని నిర్మాణానికి సంక్షన్ వస్తే మండల కేంద్రంలోనే సోషల్ వెల్ఫేర్ స్కూల్ నడుస్తుందని మండల వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ: ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి



రూ.27 కోట్ల 42 లక్షలతో మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ ప్రజల కు శాశ్వత మంచినీటి ఎద్దడి నివారణకు రూ.27 కోట్ల 42 లక్షలతో మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనిధులతో రెండు మంచినీటి ట్యాంకులు, 40 కిలోమీటర్ల మేర పైపులైన్లు నిర్మించబడతాయన్నారు.దీంతో పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.62 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం పనులు జరుగుతున్నాయని వీటిని త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నియోజకవర్గం పూర్తిగా వెనుకబడి ఉందని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని కలిసి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశామని, దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకై తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్థలం కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే యశస్వి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి మాట్లాడుతూ, ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకై స్థలం కేటాయింపు గురించి మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయింపు జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అర్జీ పెట్టుకోవడం జరిగిందని, గతంలో కూడా తహసిల్దార్, మున్సిపాలిటీ కార్యాలయంలో కూడా వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం కేటాయింపు జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, టౌన్ అధ్యక్షులు చింతల మధు, ఉపాధ్యక్షులు ఓరుగంటి ప్రవీణ్, సంఘం సభ్యులు కొండ్రాతి రామకృష్ణ, మడిపెద్ది కార్తీక్, మచ్చ యాకయ్య, ఓరుగంటి సైదులు, పొడుపుగంటి సుధాకర్, పైండ్ల సంపత్, పైండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయింపులు మానుకొని ప్రజా పాలనపై దృష్టి సాధించాలి..

సీపీఐ నిర్మాణ మహాసభలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి

నవతెలంగాణ-మరిపెడ



పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రోత్సహించడం మాని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే నిర్మాణాత్మక ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి ప్రభుత్వానికి హితవు పలికారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ మరిపెడ మండల నిర్మాణ మహాసభ మల్లెపాక యాకన్న అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా బి.విజయ సారధి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజారంగ సంస్థల నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసి ప్రజా సంపదను దోచిపెడుతున్నారని కార్మికుల హక్కులను కాలరాస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ చోద్యం చూస్తూ, ఆర్ఎస్ఎస్ ఎజెండాతో ఫాసిస్ట్ పాలన వైపు అడుగులు వేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మరిపెడను రెవెన్యూ డివిజన్ గా, మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, పోగుల శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ రషీద్, పోలెపాక వెంకన్న, నారాయణ, అంజి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తాం..



ప్రజలకు, పోలీసులకు మధ్య వారధి మీడియా

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మీడియా పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని పాత్రికేయులకు సంపూర్ణ సహకారం అందిస్తానని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు గురువారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు మహబూబాబాద్ జిల్లా లో లా అండ్ ఆర్డర్ సమస్యలు , అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా, బెల్లం లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, గంజాయి మత్తులో యువత, భూ దందాలు, ఆందోళనలకు గురిచేసే రౌడీ షీటర్ల పై చర్యలు, లని పలు అంశాలపై చర్చించడం జరిగింది.మీడియా సహాయాసహకారాలతో ప్రజలలో అవగాహనా కల్గించి మార్పు తీసుకొని రావచ్చని ఎస్పీ అన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధి గా మీడియా వ్యవస్థ పని చేయాలనీ అన్నారు.అలానే జిల్లా ఎస్పీ మీడియా నుండి కొన్ని సలహాలు, సూచనలు స్వీకరించారు. త్వరలోనే మీడియా మరియు పోలిస్ మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించాలని ఎస్పీ కోరారు. మీడియా తో స్నేహపూర్వ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు.

కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గార్ల:



జిల్లా కలెక్టర్ అద్వైత్యకుమార్ సింగ్ ను ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఇల్లందు మాజీ ఎం యం సి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ అద్వైత్య కుమార్ సింగ్ కు గురువారం పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గార్ల, బయ్యారం మండలాలకు చెందిన పలు సమస్యలను ఎమ్మెల్యే కోరం కనకయ్య జిల్లా కలెక్టర్ అద్వైత్య కుమార్ సింగ్ దృష్టి కి తీసుకువెళ్లారు.

మోడల్ స్కూల్ హాస్టల్ ప్రారంభం ఎప్పుడో..?

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని గుర్తులు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లోనే హాస్టల్ నిర్వహణ ఎప్పుడు ప్రారంభమవుతుందోనని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు ప్రధానంగా గత ఏడాది కాలంగా హాస్టల్ నిర్వహణ అంతంత మాత్రంగానే సాగుతుంది. దీంతో దిక్కు లెని స్థితిలో విద్యార్థినిలు ప్రతిరోజు ఇంటి వద్ద నుంచే భోజనం బాక్సులు తెచ్చుకోని తింటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గత ఏడాది క్రితం హాస్టల్ లో పనిచేసే వర్కర్ల మధ్య తరచూ గొడవ పడుతూ అందులోని హెడ్ కుక్కు అసిస్టెంట్ కుక్కులులాంగ్ లీవ్ పెట్టారు అప్పటినుంచి ఇప్పటివరకు మళ్లీ వారిని డ్యూటీలోకి తీసుకోకపోవడం వల్ల హాస్టల్ నిర్వహణ పూర్తిగా నిలిచిపోయింది. ఏడాది కాలం దాటుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతస్థాయి అధికారులు స్పందించి వెంటనే ఎందుకు హెడ్ కుక్కు అసిస్టెంట్ కుక్కులను విధుల్లోకి తీసుకొని హాస్టల్ నిర్వహణను ప్రారంభించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

15 లీటర్ల గుడుంబా స్వాధీనం... ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల:

నాటు సారా కేంద్రాల పై పోలీసులు దాడులు నిర్వహించి పదిహేను లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఘటన గురువారం మండలంలో జరిగింది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న కిష్టాపురం పంచాయతీ దేశ్యాతండాకు చెందిన భూక్య గోవర్ధన్, గుగులోత్ వీరన్న లు అక్రమంగా నాటు సారా తయారీ చేస్తున్నారనే విశ్వాస నియ సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో 20 కేజీల బెల్లం,2 కేజీల పట్టిక,15 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని, 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనంతరం గ్రామస్థులకు అవగహన సదస్సును నిర్వహించి నాటుసారా తయారీ చేసిన,విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడులలో స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారి శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ బాలకష్ణ, సిబ్బంది శ్రీనివాస్,కిషన్, శ్రీను తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయుల చేయూత అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు కాన్వాయిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల అందిస్తున్న చేయూత అభినందనీయమని మండల నోడల్ హెచ్‌ఎం బుధారపు శ్రీనివాస్ అన్నారు. గురువారం పాఠశాల ఉపాధ్యాయులు రూ. 25 వేలు విలువైన బూట్లు, స్పోర్ట్స్ డ్రెస్సులు, ఆట పరికరాలు, పాఠ్య సామాగ్రిని ఎంఎన్ఓ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థుల కోసం సొంత ఖర్చులతో చేయూతనివ్వడం గొప్ప విషయం అన్నారు. పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు దాతలు ముందుకు రావాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల కే పంపించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, సీఆర్పీలు నిరంజన్, రమాదేవి పాల్గొన్నారు.

నైపుణ్యతను వెలికి తీయాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఇంటింటా ఇన్నోవేటర్ విద్యార్థిని, విద్యార్థులు, యువత అన్నివర్గాల వారి నైపుణ్యతను వెలికి తీయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఉపాధ్యాయులను కోరారు. గురువారం సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (ఇన్నోవేషన్ సెల్) ఇంటింటా ఇన్నోవేటర్ మరోసారి నూతన ఆవిష్కరణలకు స్వాగతం పలికిందని స్థానిక సమస్యల పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలు రూపొందించాలన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న పరిష్కారం మీ దగ్గర ఉందా? ఈ స్వాతంత్ర్య దినోత్సవం జిల్లా పరిపాలనకు మీ ఆవిష్కరణ ప్రదర్శించే అవకాశం పొందాలని కోరారు. వివరాలను వాట్సప్ ద్వారా తెలపాలని సూచించారు. క్రింద చూపిన నెంబర్ కు వాట్సప్ చెయ్యాలని 91006 78543 వివరించారు. 3 ఆగస్టు, 2024లోపు దరఖాస్తు చేయాలని మరిన్ని వివరాల కొరకు ఈ క్రింద వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు. teamt-sic. telangana.gov.in teamtsic*tsic@telangana.gov.in ఈటెలీ కాన్ఫరెన్స్‌లో డిఈఓ రామారావు, జడ్పీ సీఈవో నర్మద, డిఎఓ అభిమన్యుడు, డిపిఓ హరిప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాల పై పోలీసుల దాడులు

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని మిర్యాలపెంట గ్రామపంచాయతీ చింతల్ తండ గ్రామంలో సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ముగ్గురి పై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన ఉండాలి: సీఐ

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామ శివారు వాచ్య తండాలో గుడుంబా స్థావురాలపై గురువారం ఉదయం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి దాడులు చేశారు. ఈ తనిఖీలు 20 లీటర్ల గుడుంబా, 500 లీటర్ల బెల్లంపానకం, దొరకగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలపై మరిపెడ సిఐ హతి రామ్ నాయక్ అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , ప్రభుత్వాలు నిషేధించిన వస్తువులను వాడిన సరఫరా చేసిన వారిపై క్రిమినల్ కేసులు ఉంటాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఈ దాడుల్లో మరిపెడ ఎస్ఐలు తెహరా బాబా, సంతోష్, పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నర్సరీ చట్టం నిబంధనలు పాటించాలి: డీఎఓ

నవతెలంగాణ-మహబూబాబాద్



నర్సరీల నిర్వహకులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని డిఏఓ అభిమన్యుడు సూచించారు గురువారం మహబూబాబాద్ లో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో నర్సరీ దారులకు నర్సరీ చట్టం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డి ఏ ఓ అభిమన్యుడు ఉద్యానవన శాఖ అధికారి మరి అన్న మాట్లాడారు రైతులు మిర్చి, కూరగాయలు, ఉల్లి తదితర సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటలకు విత్తనం బదులుగా నారు మొక్కలను స్థానిక నర్సరీలలో కొనుగోలు చేసి సాగుచేస్తున్నారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంవారు కల్తి నారుని అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు అందుబాటులో తెచ్చేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు నర్సరీ క్రమబద్ధీకరణ చట్టం 2017 అమలు కొరకు ఆదేశాలు జారీచేసారు అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే నర్సరీలలో పెంచాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా నర్సరీదారులకు తెలియజేయునది, నర్సరీలను ఉద్యాన శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని నారును నర్సరీ చట్టం ప్రకారం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , ఉద్యాన శాస్త్రవేత్త డా. ఇ. రాంబాబు, ఉద్యాన అధికారులు సి. హెచ్. రాకేశ్, వి. అనిత శ్రీ జిల్లాలో 102 నర్సరీ దారులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ జనాభా దినోత్సవమును పురస్కరించుకొని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యర్యములో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి స్థానిక తహశీల్దార్ కార్యల్యము వరకు నిర్వహించిన ర్యాలీ ని జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టోప్పో జండా ఊపి ప్రారంబించారు. ఈర్యాలీ కార్యక్రమములో జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వైదేహి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, మాత శిశు సంరక్ష ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బిందుశ్రీ, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, విజయ్ కుమార్, మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిపిఎంఓ రవీందర్ రావు, సిహెచ్ఓ కష్టార్జున రావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ పాల్గొన్నారు.

15 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 15 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆకెరు వాగు పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఈక్రమంలో జయపురం, తకౌసల్యాదేవిపల్లిలలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 15 ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. పరిషన్ లేకుండా ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

16 లీటర్ల గుడుంబా పట్టివేత...

ఇద్దరు పై కేసు నమోదు

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని బిరిశేటిగూడెం గ్రామంలో దాడులు నిర్వహించి నిషేధిత గుడాంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు గురువారం బిరిసేటి గూడెం గ్రామంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేపడితే ఇద్దరి గుడుంబా విక్రదారుల నుంచి 16 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా విక్రయదారులు జంపాల అనసూర్య, బొమ్మగాని వెంకటేశ్వర్లు,ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శుక్రవారం జులై 12, 2024 www.navatelangana.com

విద్యార్థులకు హ్యాండ్ వాష్‌పై అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గురువారం హ్యాండ్ వాష్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలలో అల్పాహారంతో పాటు భోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో వారి వారి చేతులను శుభ్రంగా కడుక్కొని తినడానికి ఉపక్రమించాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షుడు కాంట్రాగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా చేతులను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని, అందుకు తగిన ప్రాధాన్యం కల్పించాలనే లక్ష్యంతో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సుమారు పదివేల రూపాయల విలువ చేసే హ్యాండ్ శానిటైజర్లు డెటాల్ క్యాన్లు సమకూర్చుతున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అందించిన ఈ హ్యాండ్ వాష్ మెటీరియల్ విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతి కుమార్, పొదిల్లా చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో ఘనంగా కుమార షష్టి పూజలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం కుమార షష్టి పూజలు ఘనంగా జరిగాయి.ఆలయంలో కొలువుదీరిన శ్రీ నాగేంద్ర శ్రీపల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి కుమార షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో పంచామత అభిషేకం చేసి అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వర సేవా సమితి ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు గన్ను సత్యనారాయణ, నంగునూరి శైలజ, దొడ్డ విజయ్ కవిత, గుమ్మడవల్లి లక్ష్మీనారాయణ స్వరూప, గందె సుచరిత, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

అపరిచితులకు ఆశ్రయమివ్వొద్దు : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట

అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని, తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని పసర ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. గురువారం తన సిబ్బందితో కలిసి పసర పోలీస్‌స్టేషన్ పరిధిలో గల టేకులకుంట గుత్తికోయగూడెంను ఎస్ఐ కమలాకర్ సందర్శించి గిరిజనులతో మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని, కొత్త వ్యక్తులు తమ గ్రామానికి వస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. ప్రస్తుత వర్షకాలం దష్ట్యా వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

వాడ బలిజ సంఘం అభివృద్ధికి కృషి

మండల అధ్యక్షులు బొల్లే సునీల్

నవతెలంగాణ-వెంకటాపురం

వాడ బలిజ సంఘం అభివద్ధికి కృషి చేస్తానని ఆ సంఘం మండల అధ్యక్షులు బొల్లె సునీల్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం తహ సీల్దార్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గురి రమేష్, వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, కార్యదర్శి బోగట విజయ్ కుమార్, జిల్లా నాయకులు ఉప సర్పంచ్ బొల్లె మల్లికార్జున్, డేక్క శేఖర్, ఉపాధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నూతి శ్రీకాంత్, బెల్లయ్యకు సన్మానం

నవతెలంగాణ-ములుగు

హైదరాబాద్ లో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతి శ్రీకాంత్ గౌడ్, ఎస్టీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బెల్లయ్య నాయక్ లు ప్రమాణ స్వీకారం చేస్తున్న వారిని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవియాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ములుగు మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిని రాజు, మాజీ వార్డు సభ్యులు కొనుపుల కుమార్, ములుగు మండల బీసీ సెల్ ప్రచార కార్యదర్శి వేణుయాదవ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెదలు ఉప్పలయ్య, ఒగ్గు దర్గయ్య సతీమణి ఒగ్గు లక్ష్మీ అనారోగ్యంతో మరణించగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు భిక్షపతి, మృతురాలి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు మృతుల కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థికసాయం అందించారు. కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, సీనియర్ నాయకులు సారంగం, నాయకులు వినయ్, అఖిల్, రాపోలు రవి,గాడిపెల్లి మహేందర్, రాజబాబు, మునుకుంట్ల బాబు, బోలె పాషా,బుర్ర మహేందర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దారి ఇలా.. ఆసుపత్రికి వెళ్లేది ఎలా..?

నిర్లక్ష్యపు నీడలో మంగపేట పీహెచ్‌సీ

వైద్యుల తీరుపై అసంతప్తి

పట్టించుకోని ఉన్నతస్థాయి అధికారులు

నవతెలంగాణ-మంగపేట



ప్రజల అనారోగ్యాన్ని, అస్వస్థలను నయంచేసే ప్రభుత్వ ఆసుపత్రికి సుస్తినట్లుగా అనిపిస్తుంది మంగపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిని చూస్తే. పలు ఆరోగ్య సమస్యలతో మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు ఆరంభంలోనే బురద, వర్షపు నీరు స్వాగతం పలుకుతూ తన అపరిశుభ్రతను, ఆసుపత్రి పాలకుల అలసత్వాన్ని కళకు కడుతుంది. ఈ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాలంటే బురదలో నుంచి నడిచి వెళ్లాల్సిందే..

ఆస్పత్రికి ఆనారోగ్యం బారిన పడి వచ్చే వృద్ధులు, వికలాంగుల పరిస్థితి అయితే మరీ దారుణం. బురదమయమైన రోడ్డులో నుంచి వెళ్లాలంటే ఎక్కడ జరిపడతారోననే భయంతో తప్పనిపరిస్థితుల్లో బురదలో నుంచే నడిచి వెళ్లి వైద్యం చేయించుకుంటున్న పరిస్థితి నెలకొంది. అయితే వైద్య శాఖ, ఉన్నతాధికారులు మాత్రం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలకు హితబోధ కల్పిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిల్వలేకుండా చేయాలని సూచిస్తుంటారు తప్ప. వారికి ఆస్పత్రిలో బురద, వర్షపు నీటిపై వారు చేప్పే హితబోధ వర్తించదా అంటూ ప్రజలు వైద్యాధికారులపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే అభివృద్ధి నిధులతో ఈ రోడ్డుపై మొరపోయించలేరా అని ప్రజలు విమర్శిస్తున్నారు. జూలై 2న స్వచ్ఛత డేలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించారు. అయితే ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మరమ్మత్తులు చేయక పోవడం పలు విమర్శలకు దారి తీసుస్తుంది. స్వచ్ఛత డే సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పనులకు ఆసుపత్రి ఖజానాలో డబ్బులు లేవని చెప్పి ఈ పీహెచ్‌సీకి సంబంధించిన వైద్యాధికారి సుమారు 25మంది ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద రూ.300నుంచి 500 రూపా యల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు విని పిస్తున్నాయి. ఈ విషయం బయటకు పొక్కడంతో ఆసుపత్రిలోని కిందిస్థాయి సిబ్బంది నుంచి ఏఎన్ఎంలు స్టాప్ నర్సులతో సమావేశం ఏర్పాటు చేసి పరుష పద జాలంతో దూషించిదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

వైద్యుల తీరుపై అసంతప్తి


వైద్యం కోసం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలు వైద్యుల తీరుపై అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓపి సమయానికి రావడం లేదని, రోగులకు సేవలు అందించే సమయంలో విసుక్కుంటున్నారని వ్యక్తి గత పనులపై వెళుతూ అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. 24 గంటల ఆసుపత్రిలో రోగులు ఏ సమయానికి వచ్చిన సేవలు అందించాల్సిన వైద్యులు చిటపటలాడడం సబబు కాదని, వైద్యుల పని తీరుపై సంబంధి జిల్లా వైద్యాధికారి పర్యవేక్షణ పరిశీలన లోపించడం వల్లే వైద్యులు సక్రమంగా పని చేయడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా డబ్బుల వసూల్‌పై వస్తున్న ఆరోపణల విషయం తెలుసు కునేందుకు వైద్యాధికారినికి ఫోన్లో సంప్రదించగా అందు బాటులోకి రాలేదు. సీజనల్ వ్యాధులు విజంభించే ఈ సమయంలో మంగపేట వంటి మారుమూల ప్రాంతాల్లో వత్తి పట్ల నిబద్ధత ఓపిక కలిగిన వైద్యులను నియమిస్తే బాగుంటుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జంట మృతదేహాలతో రాస్తారోకో..

శాంతిభద్రతలు అరికట్టడంలో విఫలం: పెద్ది

ఉద్రిక్తతకు దారిసీన ఆందోళన..

నవతెలంగాణ -నర్సంపేట



చెన్నారావుపేట మండలం పదాహారు చింతల తండాకు చెందిన బానోతు శ్రీనివాస్, సుగుణ అనే దంపతుల హత్యా సంఘటనను నిరసిస్తూ చేపట్టిన రాస్తారోకో ఉద్రిక్తతకు దారి తీసింది. గురువారం జంట మత దేహాలను నర్సంపేటకు పోస్ట్ మార్టానికి తీసుకొచ్చారు. పోలీసు స్టేషన్ ఎదుట మతదేహాలతో తండా వాసులు రాస్తారోకో చేశారు. హంతకుడిని ఉరి తీసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆందోళన వద్దకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేరుకొని సంఘీభావం తెలిపారు. దంపతుల హత్యా సంఘటన విచారకరమని, ప్రేమో న్మాదిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తుందని, చదువుకుంటున్న విద్యార్థినీ లకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఇటీవల సాక్షాత్తు అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువక ముందే జంట హత్య సంఘటన తీవ్రంగా చలింపజేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపా డడంలో పోలీసులు విఫలమైయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఉన్మాది చేతిలో దంపతులు హత్యాగావించబడి, ఇద్దరి పిల్లలపై దాడికి పాల్పడిన సంఘటనపై ఎమ్మెల్యే ఆ కుటుంబాన్ని సందర్శించక పోవడం శోచనీయమన్నారు. వెంటనే ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు చేపట్టాలని, దంపతుల కూతురు, కుమారుడికి రక్షణ కల్పించాలన్నారు. రూ. కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి వెంకట నారాయణ, గోనె యువరాజు, వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఆందోళన తదుపరి తిరిగి వరంగల్ రోడ్డు సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ ఆందోళన వద్దకు పోలీసులు చేరుకున్నారు. ఆందోళనకారులపై లాఠీలను ఝులించి చెదరగొట్టారు. ఏసీపీ, సీఐ తదితరులు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మూడు గంటల పాటు ప్రధాన రహదారులపై స్తంభించిపోయింది. ఆ తర్వాత విరవింపజేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

పెద్ది శవ రాజకీయాలు మానుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శవ రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం మతుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు భూక్యగోపాల్ అన్నారు. గురువారం విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని 16చింతల్‌తండాలో బుధవారం అర్ధరాత్రి జంట హత్యకు పాల్పడ్డ ప్రేమోన్మాదిపై పలు సెక్షన్‌ల కేసు నమోదు అయినట్టు తెలిపారు. జంట హత్య జరగడం బాధాకర మన్నారు.హత్య జరిగిన వెంటనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించి ఏసీపీ, డీసీపీ, సీఐలతో మాట్లాడి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని,దీంతో నిందితుడిపై పలు సెక్షన్‌ల క్రింద కేసులు నమోదు చేశారని తెలిపారు. ఈ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని పెద్ది అనడం సరికాదని గోపాల్‌నాయక్ అన్నారు.

భూములను ఎవరూ కొనుగోలు చేయొద్దు

-మావోయిస్టు పార్టీ జెఎండబ్ల్యూపి కార్యదర్శి వెంకటేష్ లేఖ విడుదల

నవతెలంగాణ-వెంకటాపురం

పోరాడి సాధించుకున్న సుధన్పపల్లి భూస్వామి రామచంద్రారెడ్డితో పోరాడి సా ధించుకున్న భూములను ఎవరూ కొనుగోలు చెయ్యొదంటూ గురువారం మావోయిస్టు పార్టీ జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేరుతో లేఖ సామాజిక మాధ్యమాల్లో దర్శనమిచ్చింది. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సదన్‌పల్లి మండల గ్రామప్రజలు భూస్వా ముల దోపిడీ, నిర్బంధాలకు, అణిచి వేతలకు వ్యతి రేకంగా పోరాడి భూస్వాముల భూ ముల్లో జెండాలు పాతి రామచంద్రారెడ్డికి చెందిన 20ఎకరాల భూమిని 35ఏండ్ల క్రితం 42 మంది దళితులు ఆక్రమించుకొని కుటంబాల పోషణ చేసుకుంటున్నారు. దళితుల ఆధీనంలో ఉన్న భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఆ భూములను ఎవరూ కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు.

'పల్లా' జన్మదినం సందర్భంగా

రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ములుగు

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు గండ్ర కోట సుధీర్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మండలాలు, గ్రామాల నుంచి రక్తదాతలు హాజరై రక్తదానం చేశారు. క్రమంలో ములుగు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ జగదీష్ రక్తదాన శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం | జులై 12, 2024 | www.navatelangana.com

బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం ..

నవతెలంగాణ-చిట్యాల:



ఉద్యోగ రీత్యా బదిలీ అయిన ఉపాధ్యాయులను మాజీ సర్పంచ్, సర్పంచుల మండల అధ్యక్షుడు కామీడీ రత్నాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కాసర్ల వాసంతిలు మండలంలోని జడల్ పేట ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, డి.పద్మ, బి.రామకష్ణ ఎండి పాషా, పి. సంజీవ్, హరిత, ఇటీవల బదిలీలో భాగంగా బదిలీ కాగా మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో జడల్ పేట హైస్కూల్లో సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. వారి బోధన పద్ధతులను పాటించిన ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. తమ గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యా యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అమ్మ అధ్యక్ష కమిటీ చైర్మన్ స్వప్న, ఎక్స్ చైర్మన్ సంగీత, గ్రామస్తులు ప్రతాపరెడ్డి, ప్రభాకర్, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సివిల్ రైట్స్ డేను పకడ్బందీగా నిర్వహించాలి

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో, దళిత అణగారిన వర్గాల ప్రజల సామాజిక పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు కుల వివక్షత పై క్రమం తప్పకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, నిర్వహించే సివిల్ రైట్స్ డేను, జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహించాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది, ఈమేరకు ఆలిఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, లింగాల రామయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ పొట్ట పోచయ్య, మహదేవ్‌పూర్ మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మోటం వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం పాత్రికేయులతో మాట్లాడారు, ఎంతో ప్రాధాన్యత కలిగిన పౌరహక్కుల దినాన్ని, జిల్లాలోని, ఆయా మండలాలలోని, గ్రామాలలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరిగా నిర్వహించకపోవడం వల్ల, దళితుల అణగారిన వర్గాల అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు, సివిల్ రైట్స్ డేను పకడ్బందీగా నిర్వహించేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని తన పరిధిలోని తహసీల్దార్లకు పోలీస్అధికారులకు, ఇతర డిపార్టుమెంట్ల ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు, సివిల్ రైట్స్ డే ఆయా మండలాలలో నిర్వహించడం వల్ల స్థానికంగా ఉండే సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారం అవుతాయన్నారు. అనేక గ్రామాలలో భూమి సమస్య, కుల వివక్షత, విద్యుత్ సమస్య, అత్యధిక మంది దళిత విద్యార్థిని, విద్యార్థులు, చదివే ప్రభుత్వ పాఠశాలల సమస్య లు పేరుకుపోయి ఉన్నాయని తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకొని సివిల్ రైట్స్ డేకు అధికారాలను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆయా మండలాలలో సివిల్ రైట్స్ డే నాడు పాల్గొంటామన్నారు.



అయిత ప్రకాష్‌రెడ్డికి సన్మానం..

నవతెలంగాణ-మహదేవపూర్

హైదరాబాద లో బషీర్ బాఖ్ పరిశ్రమల భవనం తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా ఐత ప్రకాశ్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్రక్రమంలో తెలంగాణ ఐటీ, ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోటు మల్లారెడ్డి. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి చిత్రపటాన్ని అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయుడికి వీడ్కోలు.. సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ పాఠశాలలో గురువారం జరిగిన వీడ్కోలు సమావేశంలో గౌరవేని మల్లేశంకు ఘనంగా సన్మాన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు ఏ పాఠశాలకు బదిలీపైనా గాని, పదోన్నతి పైన గాని వెళ్ళినప్పటికీ తమ అంతిమ లక్ష్యం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధించడం కొరకై పని చేస్తారని, వారి యొక్క సేవలు కొనియాడారు.అలాగే పదోన్నతి పొందిన మల్లేశం మాట్లాడుతూ పాఠశాలలో తనకు సహకరించిన ప్రతి ఉపాధ్యాయుడికి మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులతో తనకున్న అనుబంధాల్ని గుర్తు చేసుకుంటూ తను ఎక్కడున్నా విద్యార్థులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా పి ఆర్ టి యు తెలంగాణ ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అర్జున్, సునీత, కళ్యాణి, శరత్,రమ, కవిత, నరసమ్మ, శంకరమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





వెళిశాల పీహెచ్‌సీలో.. ప్రపంచ జనాభా దినోత్సవం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి, ప్రజలకి హెల్త్ టైమింగ్, మరియు స్పేసింగ్ ఆఫ్ ప్రెగ్నెన్సీ అనే నినాదంతో ముందుకు పోవడం జరుగుతుందని వివరించడం జరిగింది. పిల్లల మధ్య ఎడమ కోసం స్త్రీలు అంత్రా ఇంజక్షన్స్, కాపర్ టీ, ఓరల్ పిల్స్ వడాలని, శాశ్వత కుటుంబ నియంత్రణ కొరకు పురుషులకు వెసక్టమి, స్త్రీలకు ట్యూబ్ ఎక్టమి పద్ధతుల ద్వారా నియంత్రణ చేసుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పద్ధతి పై డాక్టర్ల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి డాక్టర్ మధురిమ, హెచ్ ఈ ఓ జమాలుద్దీన్, హెచ్ వి విజయ, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, హెచ్ఎలు కష్ణారెడ్డి, సతీష్, డీఈఓ రమేష్, ఏఎన్ఎంలు సంగీత ,లావణ్య, స్వరూప, రాజేశ్వరి, మంజుల, సునీత, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహదేవపూర్:

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం నందు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత మాట్లాడుతు రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అవసరమైన తగినమౌలిక వసతులు, ఆహారం తదితర కొరత ఏర్పడి రాబోయే రోజులలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలిసి ఉంటుంది కావున ప్రజలు జనాభా నియంత్రణ లో భాగస్వాములు అయి ప్రజలు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రాజా రమణయ్య, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఆపరేటర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

సింగరేణి ప్రభావిత ప్రాంత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచిత ఒల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ ఒక పత్రికా ప్రకటన లో తెలిపారు.పదో తరగతి పాసై, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి మూడేళ్ల అనుభవం ఉన్న పరిసర/ ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల వయసు మధ్య ఉన్నవారు అర్హులని వారు తెలిపారు. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయని వారు అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 10వ తేదీ లోపు భూపాలపల్లి ఏరియా ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తులను అందజేయాలని కోరారు, నిరుద్యోగ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణ ఈనెల 15 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.

మహబూబాబాద్



ఆస్పత్రిలో పూర్తి స్థాయి వైద్యులను నియమించాలి

ఐద్వా అధ్వర్యంలో సీహెచ్‌సీ హాస్పిటల్ సర్వే

నవతెలంగాణ-గార్ల:

స్థానిక ముప్పై పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించి ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని అందించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ అధ్వర్యంలో స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ లో గురువారం ఐద్వా బందం సర్వే నిర్వహించారు.ఈ సర్వే లో స్థానిక ముప్పై పడకల ఆసుపత్రి లో రోగులకు వైద్యం అందించేందుకు సరిపడా వైద్య అధికారులు, సిబ్బంది లేకపోవడం వలన ఏజెన్సీ మండలంలో ఉన్న ప్రజలు వైద్యం కోసం ప్రయివేట్ హాస్పిటల్ లను ఆశ్రయించాల్సిన దుస్థితి దాపురించిందని సర్వే బందం ఎదుట రోగులు గోడు వెల్ల బోసు కున్నారు.ముఖ్యంగా మహిళల కు వైద్య సేవలు అందించేందుకు గైనకాలజిస్టు వైద్యులు లేకపోవడంతో మహిళ రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మహిళ రోగులు సర్వే బృందం ఎదుట వాపోయారు., వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టి లో ఉంచుకుని మండల వ్యాప్తంగా ఉన్న 39 వేల మంది ప్రజలకు వైద్య సేవలు అందించడానికి సిహెచ్ సి హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్యులను, సిబ్బంది ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఐద్వా అధ్వర్యంలో దశలవారీగా అందోళన లు చేపడతామని హెచ్చరించారు. ఈసర్వేలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆలవాల సత్యవతి, మల్లెల నాగమణి, నాయకులు తాళ్లపల్లి రమా,చింత మౌనిక, కందునూరి సుజాత, తోడేటి పద్మ జి.స్వరూప, బి.కమలా, కె.పద్మ తదితరులు ఉన్నారు.

వర్షాలు కురవాలని.. ఆదివాసీలు వనభోజనాలకు..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్టివాడ గ్రామంలో వర్షాల కోసం ఆదివాసీల ఆధ్వర్యంలో శుక్రవారం వనభోజనాలకు వెళ్లారు.. వర్షాలు కురవాలని గ్రామ ప్రజలు వనదేవతలకు మొక్కులు చెల్లించారు.. వర్షాలు బాగా కురిసి చిరు సంపదలు చిగురించి గ్రామంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ఈకార్యక్రమంలో గ్రామ ఆదివాసి మిత్రులు మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, వాసం వీరస్వామి ఆదివాసి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు.. సన్మానం

నవతెలంగాణ- దంతాలపల్లి

కుమ్మరి కుంట్ల ఉన్నత పాఠశాలలో బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరాజయ్య అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు కె.వెంకన్న బదిలీ పై దంతాలపల్లి వెళ్లగా హిందీ భాషా పండితులు ఎస్‌కే జాఫర్ అలీ, తెలుగు భాషా పండితులు కే శోభారాణి, పదోన్నతి పై వెళ్లారు. ప్రధానోపాధ్యాయులు సభాధ్యక్షులు వెంకట్రాజయ్య మాట్లాడుతూ పాఠశాలకు మౌలిక వసతుల, రూపకల్పన లోను పాఠశాల అభివృద్ధికి, కె.వెంకన్న, జాఫర్ అలీ చేసిన సేవలను కొనియాడుతూ వారు లేని లోటు ఈ పాఠశాలలో స్పష్టంగా కనపడుతుందని వారి సేవలను కొనియాడినారు..కుమ్మరి కుంట్ల పాఠశాలకు బదిలీలలో భాగంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు వేరే పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు శాలువా, మెమోంటో గిఫ్టులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి రమేష్ యాక మల్లయ్య బి వెంకన్న రజనీకాంత్ పాల్గొన్నారు.

వీఆర్ఏ కుటుంబాన్ని నాయకుల పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ విప్‌ను కలిసిన నరేష్ కుమార్



నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ-పాలకుర్తి

బెల్లయ్య నాయక్ ను కలిసిన రవీందర్



నవతెలంగాణ-హనుమకొండ టౌన్

దీక్షకును మర్యాద పూర్వకంగా కలిసిన యూటీఎఫ్ బాధ్యులు



నవతెలంగాణ-సుబేదారి

పరకాల మార్కెట్ చైర్మన్‌గిరి దక్కేదెవరికీ ?

- అనుచరుల సంప్రదింపులతో రేసులోకి బిజీబిజీ
- రెడ్డి సామాజిక వర్గానికా ? బహుజనులకేనా ?
- పదేళ్లు కష్టపడి పనిచేశాం.. ఇకనైనా గుర్తించాలి
- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి పార్టీ కార్యకర్తల వినతి



నవతెలంగాణ-పరకాల

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకులు నియోజకవర్గ ఇంచార్జీ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు తమదైన శైలిలో అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరులతో రాయబారాలు నడుపుతున్నారు. తమకే పైరవీలు ఆసిపించుకునేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తుండడమే కాకుండా ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకుందుకు పడరాని పాట్లు పడుతున్నారు. కొందరు బడా నాయకులు ఎమ్మెల్యేను ముందుస్తుగా కలవడానికి యత్నిస్తున్నా అవకాశం లభించక పోవడంతో ఆశ, నిరాశల మధ్య దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కాగా పదేళ్లుగా పార్టీనే నమ్ముకుని పని చేస్తున్న తమకే చైర్మన్‌గా అవకాశం కల్పించాలనేవాదనలు పార్టీ కోసం కష్టపడి పనిచేసి కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వారు వినిపిస్తున్నారు. పద కాలు ప్రజల ఆకాంక్ష ఉన్న నేతలే పదవులకు అర్హులంటూనే రెడ్డి సామాజిక వర్గం వైపే ఎమ్మెల్యే గురి ఉందనే గుసగుసలు పార్టీ నాయకులు, ప్రజల్లో లేకపోలేదు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి గత పాలకులు బీసీ మహిళకే కేటాయించినా మూడు నాలుగు నెలల్లో శాసనసభ ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో గత మహిళా చైర్మన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. నూతన ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు గడిచినా నేటికీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని భర్తీ చేయక పోవడంతో ఎమ్మెల్యే ఎత్తుగడలో అంతర్యం ఏమిటోనని నాయకులు చర్చించుకుంటున్నారు.

పార్టీలుమారిన నేతలు, రాజకీయమే వ్యాపారం అనే నేతలు పదవిపై కాంక్షతో నేతల రాయబారులతో ఎంతైనా ఇవ్వడానికి సిద్ధమనే సంకేతాలు ఎమ్మెల్యే అనుచరవర్గ నాయకులతో ఇప్పిస్తున్నారనే చర్చ జోరుగా సాగుతుంది. చైర్మన్ గిరిపై ఆశలు పెట్టుకున్న నాయకులు రోజురోజుకు ఎక్కువ అవుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇంటి చుట్టూ అవసరం ఉన్నా, లేకున్నా ప్రదక్షిణలు చేస్తుండడం గమనార్హం. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవికి రిజర్వేషన్ ప్రకారంగా బీసీ మహిళకే కేటాయిస్తారన్న వాదనలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎవరికి ఆ చైర్మన్ పదవిని అవకాశం కేటాయించి ఆశావహుల ఆశలకు తెరలేపి ముగింపు పలకనున్నారనే వాదనలు లేక పోలేదు.

జోష్‌లో ఉన్న ఆశావహుల్లో మాత్రం వ్యవసాయ చైర్మన్ పదవి నాకంటే నాకే నని జోరుగా ప్రచారం చేసుకుంటుండడం కొసమెరుపు. వ్యవసాయ మార్కెట్ పదవి రెడ్డి సామాజిక వర్గానికో, బీసీ మహిళకు లేదా ఇతరులకు ఎవరికి ఇస్తారో ? లేదా గతంలో పార్టీని నమ్ముకుని పనిచేసిన వారికా ? పార్టీలో చేరుతున్న వారికి ఇస్తారో ?నని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ సోద అనితరామకృష్ణ



నవతెలంగాణ-పరకాల

కుక్కల దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అర్హులైన లబ్ధిదారులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

- గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు
- సీజనల్ వ్యాధులను అరికట్టాలి
- పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి
- రోడ్ల మరమ్మతులు చేపట్టాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా



నవతెలంగాణ-పాలకుర్తి

ఊరిస్తున్న మేఘాలు - కురవని వర్షాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మిషన్‌భగీరథ గేట్‌వాల్వులు మరమ్మతు చేయాలి



నవతెలంగాణ-కాముపేట

ఘనంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-ధర్మసాగర్

అంతర పంటల సాగుతో రైతులకు మేలు : ఏవో గంగజమున



నవతెలంగాణ-కామపేట

వ్యవసాయానికి అనుకూల వాతావరణం...

అంతర పంటల సాగు రైతుకు మేలు...

వరిలో సన్న రకాలను సాగు చేయాలి...

కూలీల కొరతతో పప్పు దినుసుల సాగుకు మొగ్గు

పప్పు దినుసుల పంటలతో నేలకు సారం : గంగా జమున , ఏవో